Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

ప్రజా TV
PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 147 | హైదరాబాద్ | ఆదివారం 19 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## భారత నౌకలపై
# ఇరాన్ కాల్పులు!

- కేంద్రం ఆగ్రహం, రాయబారికి సమన్లు
- హోర్ముజ్ దాటి భారత్ దిశగా ఒక నౌక
- హోర్ముజ్‌ను మళ్లీ మూసేసిన ఇరాన్
- అమెరికా దిగ్బంధానికి నిరసనగానే..
- త్వరలో ఒప్పందానికి రండి: ట్రంప్
- లేదంటే ఇరాన్‌పై బాంబుల వర్షమే
- కాల్పుల విరమణ ఒప్పందానికీ తెర!
- అధ్యక్షుని హెచ్చరికలతో ఉద్రిక్తతలు

2లో



# మోదీ.. షాపై
# మొదటి దెబ్బ!



### వీగిన సవరణ బిల్లు..12 ఏళ్లలో మొదటిసారి వెనకడుగు

ఫలించని రాజకీయ చాణుక్యం

తర్వాతి అడుగు ఏమిటీ?

జమిలి ఎన్నికలకూ కష్టమే?

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

దేశంలో రాజకీయ దురంధరులుగా పేరుగాంచిన ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలకు మొదటి దెబ్బ తగిలింది. 12 ఏళ్ల పాటు దేశ రాజకీయాల్లో వీరు పట్టిందల్లా బంగారమే అయ్యింది. కానీ.. మొదటిసారి శుక్రవారం లోక్‌సభలో కేంద్రం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల అమలుకు తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణబిల్లు వీగిపోయింది. బిల్లుకు అవసరమైన మద్దతు సాధించడంలో కేంద్రం విఫలమైంది. ఈ బిల్లు విషయంలో ముఖ్యంగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి షాలు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. దీంతో మిగతా కేంద్రపాలిత ప్రాంతాల డీలిమిటేషన్ బిల్లులను మోదీ సర్కారు వెనక్కి తీసుకుంది. 12 ఏళ్లలో మోదీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లు ఓడిపోవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. దీంతో మోదీ, షా ద్వయం మొదటిసారి వెనకడుగు వేసినట్లు అయ్యింది.

**ఏకతాటిపైకి విపక్షాలు**

2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యాక గవర్నమెంట్ తెచ్చిన ప్రతి బిల్లు ఏదో ఒక రకంగా పాస్ అయింది. వీగిపోయిన బిల్లు ఇదే

- మిగతా 2వ పేజీలో



**ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి షాలు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. దీంతో మిగతా కేంద్రపాలిత ప్రాంతాల డీలిమిటేషన్ బిల్లులను మోదీ సర్కారు వెనక్కి తీసుకుంది. 12 ఏళ్లలో మోదీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లు ఓడిపోవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓట్లు వేశాయి. చాలా కాలం తర్వాత విపక్షాలు ఒక విషయంలో ఏకతాటిపైకి రావడం.. ప్రధాని, కేంద్ర హోం మంత్రి తమ రాజకీయ చాణుక్యం ప్రదర్శించినా.. వీరంతా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం చర్చనీయాంశంగా మారింది.**



### తెలంగాణ ఏర్పాటును అవమానించినా
# నోరు తెరవరా!

రేవంత్ ఇప్పటికీ ఖండించలేదు

మహిళా రిజర్వేషన్లపై భాజపాకు చిత్తశుద్ధి లేదు

మాజీ మంత్రి హరీశ్ విమర్శలు

జగిత్యాల: తెలంగాణ ఏర్పాటుపై పార్లమెంటులో భాజపా ఎంపీ తేజస్వీ సూర్య అవమానకరంగా మాట్లాడినా.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెనకేసుకొస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడంతో పాటు అమరుల త్యాగాలను చిన్నచూపు చూసేలా ఉన్నాయన్నారు. ఆ సమయంలో రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్, భాజపా ఎంపీలు సభలోనే ఉన్నా నోరు తెరవలేదన్నారు. తేజస్వీ మాటలను రేవంత్‌రెడ్డి ఇప్పటికీ ఖండించలేదని ఆక్షేపించారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించే భారాస సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు శనివారం ఆయన పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌తో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు విలేకరులతో

- మిగతా 2వ పేజీలో



# ఎన్డీఏకు బ్లాక్ డే

ఇది ప్రజాస్వామిక విజయం

దొడ్డిదారిన డీలిమిటేషన్ కుట్రను భగ్నం చేశాం

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ

2లో



# పాత చట్టం అయితే ఓకే

### బిల్లులో మార్పులు చేసి ప్రవేశపెట్టినా మేమంతా మద్దతిస్తాం

సోమవారం బిల్ పాస్ చేసుకుని,

మంగళవారం నుంచే అమలు చేయొచ్చు

ఢిల్లీలో మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి

రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల ఎత్తివేతే బీజేపీ లక్ష్యం

పునర్విభజనపై అఖిలపక్షంతో చర్చించాలన్న సీఎం

బీజేపీతో కలిసిన వాళ్లకు వాళ్లే నష్టం చేస్తారని వ్యాఖ్య

న్యూఢిల్లీ: పార్లమెంట్‌లో 2023లో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును సోమవారం తిరిగి సభలో ప్రవేశపెడితే తమకు ఆమోదమే అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అవసరమైతే ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 సీట్లలో 1/3 వంతు సీట్లు, రాష్ట్రాల శాసనసభల్లో 1/3 వంతు సీట్లు మహిళలకు కేటాయించేలా బిల్లులో మార్పులు చేసి ప్రవేశపెట్టినా ఇండియా కూటమితో సహా తాము మద్దతు ఇస్తామని చెప్పారు. సోమవారం బిల్ పాస్ చేసుకుని, మంగళవారం నుంచే ఈ చట్టాన్ని అమలు చేయవచ్చని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. 'ఒక గంట సమయం ఇస్తే బిల్లులో మార్పులు చేసి తెస్తామని కేంద్రమంత్రి

- మిగతా 2వ పేజీలో

# వివాహేతర సంబంధం?

### భర్తలను చంపుతున్న భార్యలు



ప్రియుడితో కలిసి బిడ్డలనూ చంపుతున్నారు

రోజుకో చోట ఘటనలు

చిచ్చు పెడుతున్న స్మార్ట్ ఫోన్, సోషల్ మీడియా

ఆశించిన ప్రేమ లభించకపోవడమేనా?

రోడ్డున పడుతున్న కుటుంబాలు

రెండు వైపులా భావోద్వేగాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

- వరంగల్ జిల్లా పరకాలకు చెందిన సుమన్ భరత్ (38) ఈ నెల 8న కనపడటం లేదని అతడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో విస్తుపోయే నిజాలు తెలిశాయి. సుమన్ భరత్ భార్య లావణ్యకు నరేశ్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉంది. ఈ విషయంపై భర్త తాగి వచ్చి వేధించడంతో, అతడిని అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకుంది. ప్రియుడు, తమ్ముడితో కలిసి రూ.5 లక్షలకు సుపారీ మాట్లాడుకుని, తన బంగారం తాకట్టు పెట్టి మరీ డబ్బులు సమకూర్చింది. ప్లాన్ ప్రకారం హంతకులు ఈ నెల 3న సుమన్ భరత్‌కు మద్యం తాగించి, బీర్ బాటిల్‌తో కొట్టి, పెట్రోల్ పోసి నిప్పంటించారు. హత్యను వీడియో తీసి లావణ్యకు చూపించి మిగిలిన డబ్బులు తీసుకున్నారు. ఈ కేసులో లావణ్యతో పాటు హంతకులను పోలీసులు అరెస్ట్ చేశారు.

- కామారెడ్డి శ్రీరాంనగర్ కాలనీలో ఓ మహిళతో సహజీవనం చేస్తున్న నర్సింలు, మహిళ కుమారుడు శ్రావణ్ తమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భావించిన నర్సింహులు, బాలుడిని హత్య చేయాలని ముందుగానే పథకం రచించినట్లు తెలుస్తోంది. సదరు ఇంట్లో లేని సమయంలో బాలుడి కళ్లలో కారం కొట్టి, గొంతు నులిమి, కర్రతో తలపై బాది నేలకేసి కొట్టి దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

ఇవి కేవలం రెండు వార్తలే కాదు. సమాజంలో మారుతున్న ధోరణులకు నిదర్శనం. వివాహేతర సంబంధాల ఉచ్చులో

- మిగతా 2వ పేజీలో

## మహిళలకు కాంగ్రెస్
# వెన్నుపోటు

బిల్లు అడ్డగింత చారిత్రక తప్పిదం

ఒవైసీ కళ్లల్లో ఆనందం కోసమే

రాహుల్, రేవంత్‌ల కుట్ర

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఫైర్

న్యూఢిల్లీ: పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్, పునర్విభజన బిల్లులను అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు చారిత్రక తప్పిదానికి పాల్పడ్డాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. మహిళలకు కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచిందని అన్నారు. కేంద్రాన్నో, బీజేపీనో కాంగ్రెస్ ఓడించలేదని,

- మిగతా 2వ పేజీలో





## ఉదయం ఎండ..
# సాయంత్రం దండ

కుమురంభీమ్ జిల్లా కెరిమెరిలో 44.6 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత

వివిధ జిల్లాల్లో వడదెబ్బకు ఇద్దరు

వ్యవసాయ కూలీలు సహా నలుగురు మృతి

సాయంత్రానికి చల్లబడ్డ వాతావరణం..

హైదరాబాద్ సహా పలుచోట్ల చిరుజల్లులు

రెండ్రోజులు కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం: ఐఎండీ

2లో

## తెలంగాణ ఏర్పాటును అవమానించినా
# నోరు తెరవరా!

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్లపై భాజపాకు చిత్తశుద్ధి లేదని, కాంగ్రెస్ దాగుడు మూతలాడిందని హరీశ్‌రావు ఆరోపించారు. మహిళా బిల్లులో డీలిమిటేషన్‌ను ఎందుకు కలిపారని ఆయన ప్రశ్నించారు. బిల్లు వీగిపోయినందుకు నిరసనగా సీఎం ఇంటి ముట్టడికి భాజపా పిలుపునిస్తే.. రేవంత్‌రెడ్డి మాత్రం దిల్లీలో భాజపా కేంద్ర మంత్రి ఇంటికి అల్పాహారానికి వెళ్లారని ఎద్దేవా చేశారు. హైబ్రిడ్, క్రాస్ బ్రీడ్ సిద్ధాంతం అంటే ఇదేనా! అని ప్రశ్నించారు. 'రేవంత్ పోవాలి... కేసీఆర్ రావాలి' అన్నది 4 కోట్ల ప్రజల ఆకాంక్ష అని, విలువలతో కూడిన రాజకీయం చేసిన సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డి చేరికతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ఉత్తర తెలంగాణలో భారాసకు బలం చేకూరుతుందని హరీశ్‌రావు అన్నారు.

### భయంతోనే సీఎం మేడిగడ్డ పర్యటన : కేటీఆర్

జగిత్యాలలో కేసీఆర్ సభ తలపెట్టిన రోజే భయంతో సీఎం రేవంత్‌రెడ్డి మేడిగడ్డ పర్యటనకు వెళ్తున్నారని.. సభ ఏర్పాటు చేశారని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో రాజకీయ పునరేకీకరణకు జీవన్‌రెడ్డి లాంటి సీనియర్ నాయకుడి చేరికే నిదర్శనమన్నారు. ఆరు గ్యారంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలిచ్చి ఎగవేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వ భరతం పట్టడానికి ప్రజలు రంగం సిద్ధం చేసుకుంటున్నారన్నారు. భారాస నేతలు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కొప్పుల ఈశ్వర్, ప్రశాంత్‌రెడ్డి, ఎల్.రమణ, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్‌రెడ్డి, సుంకె రవిశంకర్, ఎ.జీవన్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏకు బ్లాక్ డే

## ఇది ప్రజాస్వామిక విజయం: కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడం ప్రజాస్వామి క విజయమని, ఎన్డీయే కూటమికి బ్లాక్ డే అని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ అభివర్ణించారు. విపక్షాల ఐక్యతకు ఇదొక నిదర్శనమని హర్షం వ్యక్తంచేశారు. ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్‌లో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్‌ను అమలుచేయాలని కేంద్రం కుట్ర పన్నిందని, ఆ కుట్రను ఇండియా కూటమి విజయవంతంగా భగ్నం చేసిందని, తద్వారా కేంద్ర ప్రభుత్వానికి పెద్ద షాక్ ఇచ్చామని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని, సమాఖ్య వ్యవస్థను బలహీనపరిచే ఎలాంటి కుట్రనైనా తాము ఉపేక్షించమని స్పష్టంచేశారు. కేంద్రంలో శాశ్వతంగా అధికారంలో ఉండాలని బీజేపీ భావిస్తున్నదని, కానీ.. కాంగ్రెస్ ఆ కలను సాకారం కానివ్వదని హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్ల పేరుతో కేంద్రం సమాఖ్య స్ఫూర్తి దెబ్బతీస్తోందని ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన సాకుతో మహిళా కోటాను వాయిదా వేయాలని చూడటం సరికాదని అభిప్రాయపడ్డారు. రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ ఈ బిల్లును తెరపైకి తెచ్చిందని విమర్శించారు. మహిళలను కేవలం ఓటు బ్యాంకుగా చూడటం మానుకోవాలని హితవు పలికారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మహిళా కోటా బిల్లు ఆమోదం పొందితే తమ విజయంగా.. బిల్లు వీగిపోతే కాంగ్రెస్ పార్టీపై నెపం నెట్టాలని బీజేపీ నేతలు పథకం పన్నారని మండిపడ్డారు. కానీ, మహిళలకు బీజేపీ కుయుక్తులన్నీ తెలుసునని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆమె ఉన్నావ్, హాథ్రస్ అత్యాచార ఘటనలు, మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనలనూ ప్రస్తావించారు. బీజేపీ నేతలు నాడు బాధితులకు ఎందుకు మద్దతు ఇవ్వలేదని నిలదీశారు. అప్పుడు, నోరు మెదపకుండా ఇప్పుడు మహిళా రిజర్వేషన్లంటూ మొత్తుకుంటే, మహిళా లోకం చూస్తూ ఊరుకోదని చురకలంటించారు. నిజంగా కేంద్ర ప్రభుత్వానికి మహిళలకు నిజంగా మేలు చేయాలని ఉంటే, 2023 మహిళా కోటా బిల్లునే అమలు చేయవచ్చు కదా అని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు.

# మోదీ.. షాపై మొదటి దెబ్బ!

(మొదటి పేజీ తరువాయి)

మొదటిది. 2011 నుంచి ఇప్పటి వరకు ప్రవేశ పెట్టిన అన్ని రాజ్యాంగ సవరణ బిల్లులు పాస్ అయ్యాయి. కానీ, ఈ బిల్లు మాత్రం వీగిపోయింది. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదు కాబట్టి.. దీనికి అనుబంధంగా ఇంటర్ లింక్‌గా ఉండే మరో రెండు బిల్లులు (డీలిమిటేషన్ బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల సవరణ బిల్లు) ప్రభుత్వం ఉపసంహరించుకుంది. విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓట్లు వేశాయి. చాలా కాలం తర్వాత విపక్షాలు ఒక విషయంలో ఏకతాటిపైకి రావడం.. ప్రధాని, కేంద్ర హోం మంత్రి తమ రాజకీయ చాణుక్యం ప్రదర్శించినా.. వీరంతా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం చర్చనీయాంశంగా మారింది. మహిళా రిజర్వేషన్ అమలు చేసేందుకు లోక్‌సభలో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిన నేపథ్యంలో నియోజకవర్గాల పునర్విభజన ఇప్పట్లో ఉండదనే అభిప్రాయాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న సీట్ల ప్రకారమే సాధారణ ఎన్నికలు జరుగుతాయని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. జమిలి ఎన్నికలు కూడా నిర్వహించడం కష్టమేనని అంటున్నాయి. ఒకవేళ పునర్విభజన, మహిళా బిల్లులను కేంద్రం మళ్లీ ఆమోదించుకోవాలనుకుంటే విపక్షాల సూచనలను పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుందని చెబుతున్నాయి. అంతేకాకండా కేంద్రంలో మోదీ ప్రభుత్వం పదవీకాలం 2029తో ముగియనుంది. ఇప్పటికే రెండేళ్లు గడిచిపోగా ఇంకా మూడేళ్లు మిగిలిఉన్నాయి. జనగణన పూర్తి చేసి గణాంకాలు ప్రకటించేందుకు రెండేళ్లు సమయం పడుతుందని అధికారిక వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆ తర్వాత డీలిమిటేషన్ కోసం కమిషన్ వేసి, ఈ ప్రక్రియను పూర్తి చేయడం ఏడాదిలో సాధ్యం కాదని చెబుతున్నాయి. అలాకాకుండా 2026 జనాభా లెక్కలతో సంబంధం లేకుండా డీలిమిటేషన్ కోసం అఖిలపక్ష పార్టీలు, స్టేక్ హోల్డర్లతో మీటింగ్‌లో నిర్వహించి ఏకాభిప్రాయనికి వస్తే ఈ బిల్లులు ఆమోదం పొందే అవకాశం ఉంటుందని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల జమిలి ఎన్నికలకు కూడా మార్గం సులభతరమవుతుందని అంటున్నారు.

# మహిళలకు కాంగ్రెస్ వెన్నుపోటు

(మొదటి పేజీ తరువాయి)

70 కోట్ల మంది మహిళలను ఓడించిందని చెప్పారు. మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ కళ్లలో ఆనందం చూసేందుకే రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఈ బిల్లులను అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. శనివారం ఢిల్లీలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఇలా చేయడం కొత్తేమీ కాదని, గతంలో ఏడుసార్లు కుట్రలు చేసి మహిళా బిల్లును అడ్డుకున్నారని విమర్శించారు. దేవెగౌడ, వాజ్‌పేయి ప్రభుత్వాల హయాంలో బిల్లు పేపర్లు చించి స్పీకర్, ప్రధానిపై వేశారని, మన్మోహన్‌సింగ్ హయాంలో మిత్రపక్షాలను ఉసిగొల్పి అడ్డుకునేలా నాటకాలాడారని మండిపడ్డారు.

### దక్షిణాదికి తీరని ద్రోహం

దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందని మొన్నటిదాకా గగ్గోలు పెట్టిన విపక్షాలు, ఇప్పుడు సీట్లు పెంచుకునే అవకాశం వస్తే అడ్డుకోవడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని కిషన్‌రెడ్డి అన్నారు. మోదీ ప్రభుత్వం డీలిమిటేషన్ ద్వారా తెలంగాణలో ఎంపీ స్థానాలను 17 నుంచి 26కు, ఏపీలో 25 నుంచి 38కి, అలాగే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోనూ స్థానాలను పెంచే ప్రయత్నం చేసిందని అన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని చేజార్చినందుకు రాహుల్‌గాంధీ 30 కోట్ల మంది దక్షిణాది ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సైనికులు చేపట్టిన సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌లను మాయాజాలంగా అభివర్ణించడం ద్వారా 140 కోట్ల మంది ప్రజలను, సైనికులను రాహుల్ అవమానించారన్నారు. బీజేపీకి మహిళను అధ్యక్షురాలిగా చేశారా అని ప్రశ్నించే నైతిక హక్కు రేవంత్‌రెడ్డికి లేదన్నారు. దశాబ్దాల పాటు ఉమ్మడి ఏపీని, తెలంగాణను పాలించిన కాంగ్రెస్ ఏనాడైనా బీసీని లేదా మహిళను సీఎం చేసిందా? అని నిలదీశారు.

# వివాహేతర సమ్‌బంధం?

(మొదటి పేజీ తరువాయి)



చిక్కుకుని కుటుంబాలను కూల్చుకుంటున్నారు. కట్టుకున్న భర్తను, కడుపున పుట్టిన బిడ్డలను చంపుకుంటున్నారు. వివాహేత సంబంధాలు పచ్చని సంసారంలో చిచ్చు పెడుతున్నాయి. ఈ అక్రమ సంబంధాల వల్లో ఎన్నో ప్రాణాలు పోతున్నాయి. దేశంలో వివాహేతర సంబంధాలు పెరుగుతున్నాయని ఇటీవల ఓ సర్వే వెల్లడించింది. దేశంలో ఏయే నగరాల్లో ఈ వివాహేతర సంబంధాలు ఎక్కువగా ఉన్నాయి అనేదానిపై అధ్యయనం చేసింది. వివాహేతర సంబంధాలు ఎక్కువగా ఉన్న నగరాల జాబితాలో టెక్ హబ్ బెంగళూరు మొదటి స్థానంలో నిలిచింది. తర్వాత ముంబై, కోల్‌కతా, ఢిల్లీ, పుణె నగరాలు వరుస స్థానాల్లో నిలిచాయి. సమాజంలో విడాకులు, కుటుంబ కలహాలు పెరగడానికి వివాహేతర సంబంధాలే ప్రధాన కారణమని సర్వే నివేదిక తెలిపింది. వివాహేతర సంబంధాలు పెరగడానికి కారణం భావోద్వేగ అసంతృప్తి, వ్యక్తిగత అవసరాలు తీర్చకపోవడం, శారీరక–మానసిక సాన్నిహిత్యం లేకపోవడం, వివాహేతర యాప్‌ల వాడకం సంస్థ పేర్కొంది.

### స్మార్ట్ ఫోన్లు.. సోషల్ మీడియా కారణమా?

ఆధునిక యుగంలో స్మార్ట్ ఫోన్లు, సోషల్ మీడియా ప్రభావం అంతా ఇంతా కాదు. ఈ ఉపకరణాల కారణంగా మానవీయ సంబంధాలు బలపడుతున్నాయో లేదో కానీ.. భార్యాభర్తల సంబంధాలు మంటగలిసిపోతున్నాయి. కుటుంబ వ్యవస్థ దెబ్బతింటోందనే చెప్పాలి. కుటుంబ సభ్యులతో కలిసి సమయాన్ని వెచ్చించే వారి సంఖ్య రోజు రోజుకీ తగ్గిపోతుంది. స్మార్ట్ ఫోన్లలో సంసారం చేసే వారి సంఖ్య పెరిగిపోతోంది. ఫలితంగా అనుబంధాలు సన్నగిల్లిపోతున్నాయి. సంపాదన కోసం ఆరాటం.. ఆడంబరాలకు ప్రాధాన్యంతో మానవ సంబంధాలకు విలువ లేకుండా పోతున్నాయి. ఫలితం నేరాల సంఖ్య పెరగడం. హత్యలు పెరిగిపోవడం.. క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిపోతున్నాయి.

### ఎవరి పాత్ర ఎంత?

వివాహేతర సంబంధాల విషయంలో ఎవరి పాత్ర ఎంత అనే చర్చ చాలా రోజులుగా సాగుతోంది. సమాజంలో ఆడామగా లింగం బేధం వున్నప్పుడు అన్నీ రంగాల్లో స్త్రీపురుషులు కలిసి పనిచేస్తుంటారు. అలాంటి పరిస్థితుల్లో కుటుంబ వ్యవస్థ కంటే బయట సమాజంలో వున్న వ్యక్తులతో పరిచయం వివాహేతర సంబంధాలకు దారితీస్తుంది. ఇక సాధారణంగా పురుషులు సంపాదన వైపు మొగ్గు చూపుతారు. మహిళలు అన్నీ రంగాల్లో రాణించినా.. ఇంటికే పరిమితమై.. భర్త బంగారంగా చూసుకున్నా.. సంపాదించినా.. తన భావోద్వేగాలను అర్థం చేసుకోలేకపోతున్నారనే ఆవేదన మహిళలు వివాహేతర సంబంధాలు నెరపేందుకు కారణం అవుతుందని.. అలాగే పురుషుడు కుటుంబంతో కంటే.. కార్యాలయాల్లో ఎక్కువ సమయం గడపడం ద్వారా అక్కడ తనకు నచ్చిన వ్యక్తితో పరిచయం కాస్త ప్రేమగా.. ఆపై అక్రమ సంబంధాలుగా మార్చేసుకుంటాడు. భార్యాభర్తలు తమ తమ భావాలను పంచుకునేందుకు, ఒకరిపై ఒకరు ప్రేమను వ్యక్తం చేసేందుకు కూడా ప్రస్తుతం బిజీ లైఫ్‌లో టైమ్ లేకపోవడం ఇందుకు ప్రధాన కారణమని సైకలాజిస్టులు అంటున్నారు. భార్యాభర్తలు మనసు విప్పి మాట్లాడటం, ఏ విషయాన్ని దాచకుండా వుండటం, అలాగే మహిళలు కుటుంబ బాధ్యతలు, ఇంటి బాధ్యతలు, పిల్లల పట్ల శ్రద్ధ చూపడం చేస్తూనే.. భర్తతో కాలం గడపటం.. వారిని కేర్ చేస్తూ వుండాలి. ఇంట్లోని కమిట్మెంట్లు, పిల్లలు కలిగిన తర్వాత భర్తను పక్కనబెట్టేయడం కూడదు. జీవితం బోరింగ్ లేకుండా చూసుకోవడం కూడా ఈ వ్యవహారంలో చాలా ముఖ్యం. భార్యాభర్తలు వారానికి ఒక్కసారైనా ఏకాంతంగా గడపడం, మాట్లాడుకోవడం, డేట్‌కు వెళ్లడం చేస్తుండాలి. పురుషులు ఆదాయం కోసం పరుగులు తీస్తున్న ఈ కాలంలో ఆఫీసును వచ్చిన వెంటనే.. ఈ రోజు ఎలా సాగింది అని అడిగే భార్య వుంటే మంచిదని ఆశిస్తారు. ఇలా చేస్తే కొంతలో కొంతైనా ఈ దారుణాలు ఆగే అవకాశం అంటుదని సైకాలజిస్టులు చెబుతున్నారు.

- సయ్యద్ ముజీబ్ అక్తర్,
ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా

# ఉదయం ఎండ.. సాయంత్రం రండా

## రెండ్రోజులు కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం: ఐఎండీ

హైదరాబాద్/ఎల్లారెడ్డి/మానవపాడు/మంథని రూరల్/బోయినపల్లి (చొప్పదండి): రాష్ట్రంలో ఎండలు భగ్గుమంటున్నాయి. శనివారం చాలాచోట్ల పగటి ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యాయి. కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరిమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవగా నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం బుట్టాపూర్‌లో 44.5 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ టౌన్‌లో 44.4 డిగ్రీలు, నల్లగొండ జిల్లా మాడుగులపల్లిలో 44.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. వివిధ జిల్లాల్లో వడగాడ్పులకు తాళలేక నలుగురు మృతిచెందారు. మృతులను పెద్దపల్లి జిల్లా మంథని మండలం చిన్న ఓదాల గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ దాసరి రమేశ్ (45), రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన నల్లాల మోహన్ (46), జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం కొర్విపాడు గ్రామానికి చెందిన ఉపాధి కూలీ చిన్న ఊశన్న (63), కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం అడివి లింగాలకు చెందిన రైతు లింగాల రాములు (59) మృతిచెందినట్లు పోలీసులు పేర్కొన్నారు.

### అల్పపీడన ప్రభావంతో..

శనివారం సాయంత్రానికి వాతావరణం కాస్త చల్లబడింది. తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో కొనసాగు తున్న అల్పపీడన ప్రభావంతో హైదరాబాద్ పరిసర ప్రాంతాలతోపాటు రాష్ట్రంలోని పలుచోట్ల తేలికపాటి జల్లులు కురిశాయి. రానున్న రెండ్రోజులు కూడా పలుచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. అయితే గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదని తెలిపింది. రానున్న రెండ్రోజులు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# పాత చట్టం అయితే ఓకే

(మొదటి పేజీ తరువాయి)

అమిత్‌షా చెప్పారు. చిత్తశుద్ధి ఉంటే సోమవారం వరకు ప్రస్తుతమున్న 543 సీట్లతోనే మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకు రావాలి..'అని ముఖ్యమంత్రి అన్నారు. మహిళా రిజర్వేషన్లను నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టి రాజ్యాంగాన్ని మార్చుతామంటే దేశ ప్రజలు ఒప్పుకోరని అన్నారు. పార్లమెంట్‌లో ఓడిపోయింది మోదీ అహంకారమేనని వ్యాఖ్యానించారు. శనివారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో సీఎం విలేకరులతో మాట్లాడారు.

### అలాగైతే దక్షిణాది రాష్ట్రాల సీఎంల మద్దతు..

'నియోజకవర్గాల పునర్విభజనకు అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలి. నిపుణులతో చర్చించాలి. ప్రతి రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయం తెలుసుకోవాలి. ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి జాతీయ ఏకాభిప్రాయ సాధనకు కృషి చేయాలి. ఆయా రాష్ట్రాలతో సంప్రదించి శాసనసభల్లో స్థానాల సంఖ్య పెంచవచ్చు. 2011 జనాభా లెక్కలు, ఇతర డేటా ఎన్నికల కమిషన్ దగ్గర ఉన్నాయి. 2009లో డీలిమిటేషన్ జరిగింది. ఆ లెక్కలతో ఆగస్టు 15, 2026 లోపు మహిళలకు 33% రిజర్వేషన్లను కల్పించవచ్చు. ఆ రిజర్వేషన్లను ప్రధానమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్‌లో 2027లో జరిగే ఎన్నికల్లో అమలు చేయవచ్చు. ఆ విధంగా రిజర్వేషన్లు అమలు చేస్తే... తెలంగాణ సీఎంగా నేను బాధ్యత తీసుకుని దక్షిణాది రాష్ట్రాల సీఎంలు స్టాలిన్, పినరయి విజయన్, సిద్ధరామయ్య, చంద్రబాబునాయుడు, రంగసామిలతో చర్చలు జరుపుతా. ఇండియా కూటమి నేతల మద్దతు కూడగతా. 2023లో పాస్ అయిన బిల్లుకు ఒక చిన్న మార్పు చేసి రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉంది. కానీ బీజేపీ ఉద్దేశం రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్లు ఎత్తివేయడమే..'అని రేవంత్ స్పష్టం చేశారు.

### ప్రమాదకరమైన పునర్విభజనను అడ్డుకున్నాం..

'దేశ భవిష్యత్తును, సమగ్రతను బలహీనపర్చేలా దేశ రాజకీయ చిత్రపటాన్నే మార్చే బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం తీసుకువచ్చింది. దానిని ప్రతిపక్ష పార్టీలు ఓడించాయి. కేవలం ప్రమాదకరమైన నియోజకవర్గాల పునర్విభజననే ప్రతిపక్షాలు అడ్డుకున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్దేశాన్ని, మోదీ అహంకారాన్ని నిలువరించాయి. వాస్తవానికి ఎంపీ సీట్ల పెంపుతో ఎలాంటి లాభం లేదు. కేవలం పాలసీలు రూపొందించేందుకే రెండు సభలు ఉన్నాయి. దీనికన్నా రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్లు పెంచడం ఉత్తమం. ఇందుకోసం 2026 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలి. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని ఏ ఒక్కరూ ప్రశ్నించలేరు. దేశానికి కాంగ్రెస్ మహిళా రాష్ట్రపతి, ప్రధానమంత్రిని అందించింది. లోక్‌సభ స్పీకర్‌గా, అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు, ముఖ్యమంత్రులుగా మహిళలను కాంగ్రెస్ పార్టీ చేసింది. కానీ 1980లో ఏర్పడిన బీజేపీకి ఇప్పటివరకు 15 మంది అధ్యక్షులైతే అందులో ఒక్కరూ కూడా మహిళ లేరు. అడ్వాని, మురళీ మనోహర్ జోషి లాంటి వాళ్లు రెండు మూడు సార్లు అధ్యక్షులయ్యారు. కానీ ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు..'అని సీఎం చెప్పారు. తాను సూచించిన విధానం బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్‌కు నచ్చకపోతే ప్రత్యామ్నాయం ఏమిటో చెప్పాలని అన్నారు. 'తల్లిని చంపి.. బిడ్డను రక్షించారు..'అని మోదీ రాష్ట్ర విభజనపై పలుమార్లు ద్వేషం చూపారని, ఇప్పుడు ఆయన బాటలోనే ఎంపీ తేజస్వీ సూర్య పయనిస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, సురేష్ షెట్కార్, బలరాం నాయక్, విప్‌లు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, మనోహర్‌రెడ్డి, మేఘారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బలహీనంగా ఉన్నప్పుడు కబ్జా చేస్తారు..

విలేకరుల సమావేశం అనంతరం సీఎం మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా.. 'బిల్లులకు టీడీపీ మద్దతు ఇచ్చింది. దాని ప్రభావం ఎలా ఉంటుంది? ఆ పార్టీకీ రాజకీయంగా నష్టం చేకూరుతుందా?'అనే ప్రశ్నకు.. 'ప్రభావం ఏమీ ఉండదు. సభలో నీళ్లకు నీళ్లు.. పాలకు పాలు తేలిపోయాయి. అదొక ముగిసిన అధ్యాయం. బీజేపీతో ఎవరు కలిసినా వారికి ఏదో ఒకరోజు వాళ్లే (బీజేపీ) నష్టం చేస్తారు. అందుకు నితీశ్‌కుమార్, ఏక్‌నాథ్ షిండే, నవీన్ పట్నాయక్‌లే ఉదాహరణ. వాళ్లు బలహీనంగా ఉన్నప్పుడు వీళ్లు కబ్జా చేస్తారు. మనం బలహీనపడ్డప్పుడు వాళ్లు మనల్ని తినేస్తారు..'అని రేవంత్ వ్యాఖ్యానించారు.

# భారత నౌకలపై ఇరాన్ కాల్పులు!

- కాల్పుల విరమణ ఒప్పందానికీ తెర!
- అధ్యక్షుని హెచ్చరికలతో ఉద్రిక్తతలు

కైరో/న్యూఢిల్లీ: అంతర్జాతీయ చమురు రవాణాకు జీవనాడి అయిన హార్ముజ్ వద్ద ఉద్రిక్తతలు మళ్లీ తారస్థాయికి చేరుతున్నాయి. ఆ జలసంధిని తెరిచినట్టు ఇరాన్ శుక్రవారం ప్రకటించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో హార్ముజ్‌ను దాటుతున్న రెండు భారత చమురు నౌకలపై శనివారం ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ (ఐఆర్‌జీసీ)కి చెందిన స్పీడ్ బోట్లు కాల్పులకు దిగాయి. దాంతో అవి జలసంధిని దాటకుండానే వెనుదిరిగినట్టు అంతర్జాతీయంగా నౌకల రాకపోకలను ట్రాక్ చేసే టాంకర్‌ట్రాకర్స్ డాట్‌కామ్ తదితర సంస్థలు వెల్లడించాయి. వాటిలోని సిబ్బంది సురక్షితంగానే ఉన్నట్టు తెలుస్తోంది. దీనిపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భారత్‌లో ఇరాన్ రాయబారి మొహమ్మద్ ఫతాలీకి సమన్లు జారీ చేసింది. అంతేగాక ఇరాన్ చర్యపై తీవ్ర నిరసన కూడా వెలిబుచ్చినట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఐఆర్‌జీసీ కాల్పులతో మరో నాలుగు భారత చమురు నౌకలు హార్ముజ్‌ను దాటకుండానే వెనుదిరిగాయి. చమురు, సహజవాయువు, ఎరువుల నిల్వలతో కూడిన 13 భారత నౌకలు ప్రస్తుతం జలసంధి వద్ద చిక్కుబడి ఉన్నాయి. అవి సురక్షితంగా హార్ముజ్ దాటేలా ఇరాన్‌తో భారత్ సంప్రదింపులు జరుపుతోంది. అయితే 'దేశ్ గరిమ' అనే చమురు నౌక శనివారం హార్ముజ్‌ను దాటి భారత్‌వైపు బయల్దేరినట్టు తెలుస్తోంది. మరోవైపు హార్ముజ్ జలసంధిని తిరిగి మూసేస్తున్నట్టు ఇరాన్ తాజాగా ప్రకటించింది. తమ ఓడరేవుల దిగ్బంధానికి అమెరికా స్వస్తి పలకని కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. దిగ్బంధం కొనసాగినంత కాలం హార్ముజ్‌ను తెరవబోమని ప్రకటించింది. దీనికి తోడు ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి బెదిరింపులకు దిగారు. త్వరలో ఒప్పందానికి రానిపక్షంలో కాల్పుల విరమణ పొడిగింపు ఉండబోదని కుండబద్దలు కొట్టారు. అంతేగాక ఇరాన్‌పై మళ్లీ బాంబుల వర్షం కురిపిస్తామని తాజాగా హెచ్చరికలు జారీ చేశారు. అణు కార్యక్రమంతో పాటు అన్ని అంశాలపైనా ఇరాన్ తమతో సమగ్ర ఒప్పందం కుదుర్చుకునేదాకా ఆ దేశ ఓడరేవుల దిగ్బంధం కొనసాగుతుందని కూడా అధ్యక్షుడు స్పష్టం చేశారు. దాంతో ఆసియాలో పరిస్థితులు మళ్లీ విషమించేలా కన్పిస్తున్నాయి.

### త్వరలో చర్చలు!

అమెరికా, ఇరాన్ నడుమ మరో దఫా శాంతి చర్చల కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నట్టు పాకిస్తాన్ వెల్లడించింది. ఆ రెండు దేశాల నడుమ కాల్పుల విరమణ ఏప్రిల్ 22తో ముగుస్తుండటం తెలిసిందే. ఆ లోపే చర్చలు జరిగే అవకాశమున్నట్టు పాక్ పేర్కొంది. చర్చల నిమిత్తం పంపిన అమెరికా నూతన ప్రతిపాదనలను పరిశీలిస్తున్నట్టు ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కూడా వెల్లడించింది.

### ఇప్పటిదాకా 23 నౌకలు వెనక్కు

ఇరాన్ ఓడరేవులను దిగ్బంధించినప్పటి నుంచీ ఇప్పటిదాకా హార్ముజ్ జలసంధి వద్ద 23 నౌకలను అడ్డగించి వెనక్కు పంపినట్టు అమెరికా పేర్కొంది. ఆ దేశ సెంట్రల్ కమాండ్ ఎక్స్ పోస్టులో ఈ మేరకు వెల్లడించింది. ఇరాన్ ఓడరేవులతో పాటు ఆ దేశ తీర ప్రాంతమంతటా నౌకల రాకపోకలపై నిషేధం పూర్తిస్థాయిలో కొనసాగుతున్నట్టు పేర్కొంది. అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 13న అమెరికా సైన్యం ఇరాన్ ఓడరేవుల దిగ్బంధానికి దిగింది. శత్రువులపై తీవ్ర పోరాటానికి ఇరాన్ సిద్ధంగా ఉందని ఆ దేశ సుప్రీం నేత మొజ్తబా ఖమేనీ స్పష్టం చేశారు. వారికి భారీ ఓటమి రుచి చూపేందుకు ఇరాన్ నావికా దళం ఇప్పటికే సర్వ సన్నద్ధంగా ఉందని శనివారం విడుదల చేసిన సందేశంలో పేర్కొన్నారు. ఇరాన్ సైన్యం వ్యవస్థాపక దినం సందర్భంగా సాయుధ దళాలకు ఆయన శుభాకాంక్షలు అందజేశారు. పశ్చిమాసియా యుద్ధంలో ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై సైన్యం చేపట్టిన డ్రోన్ దాడులను ప్రత్యేకంగా ప్రశంసించారు.

### లెబనాన్‌లో శాంతిదళాలపై కాల్పులు

పారిస్: లెబనాన్‌లో ఐరాస శాంతి పరిరక్షక దళంపై శనివారం జరిగిన కాల్పుల్లో ఒక ఫ్రెంచి సైనికుడు మృతి చెందాడు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్ ఈ మేరకు వెల్లడించారు. తమ దేశానికి చెందిన మరో ముగ్గురు సైనికులు గాయపడ్డట్టు తెలిపారు. దక్షిణ లెబనాన్‌లో శనివారం ఉదయం ఈ ఉదంతం చోటుచేసుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఇది హెజ్బొల్లా మిలిటెంట్ సంస్థ పనేనని ఇప్పటి దాకా అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నట్టు సోషల్ మీడియా పోస్టులో మాక్రాన్ వివరించారు. ఇందుకు బాధ్యులైన వారిని లెబనాన్ ప్రభుత్వం తక్షణం అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శుద్ధి చేసిన యురేనియం నిల్వలను అమెరికాకు అప్పగించే ప్రసక్తే లేదని ఇరాన్ కుండబద్దలు కొట్టింది. వాటిని అప్పగించేందుకు ఇరాన్ అంగీకరించిందనే అర్థం వచ్చేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. వాటిని ఇరాన్ విదేశాంగ శాఖ ఉప మంత్రి సయీద్ ఖతీబ్‌జాదే పూర్తిగా ఖండించారు. అంతేగాక, "అమెరికా మితిమీరిన అహంకారంతో వ్యవహరిస్తోంది. కనుక ఆ దేశంతో మరో దఫా చర్చలకు ఇరాన్ సిద్ధంగా లేదు"అని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ వద్ద 440 కిలోలకు పైగా శుద్ధి చేసిన యురేనియం నిల్వలున్నట్టు అంచనా.



## బిజెపి ఆధ్వర్యంలో మహిళ బిల్లును వ్యతిరేకించిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 18**

రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు జిల్లా పార్టీ ఆదేశానుసారం శనివారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి, ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహిళ బిల్లును వీగిపోయేలా చేసినందుకు కాంటా చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమురాజుల శ్రీదేవి జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్, పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ, మహిళల సంక్షేమం కోసం అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని నరేంద్ర మోడీ, 33% రిజర్వేషన్ మహిళా బిల్లును ఆమోదించాలని మూడు రోజులుగా పార్లమెంట్లో బిల్లును ప్రవేశపెట్టిన కూడా ఈ కాంగ్రెస్ కూటమి మహిళా బిల్లును వీగిపోయాలా చేసింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కుటుంబ పాలన తప్ప మహిళలకి మంచి చేయాలని రాజకీయంలోకి మహిళలు అన్నిట్లో ముందుండాలని ఆలోచన లేదు. ఇందిరా గాంధీ, ప్రధానమంత్రి గా ఉన్నా కూడా మహిళా బిల్లు రావాలి మహిళలను ముందు ఉంచాలని ఏ రోజు కూడా వారు పోరాడలేదు. అంతేకాకుండా ఇప్పుడొచ్చిన అవకాశాన్ని కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాకుండా చేసినందుకు మహిళలందరికీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్,జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి కోడి సురేష్,పట్టణ ఉపాధ్యక్షులు సల్లం సుమలత,లీగల్ సెల్ కన్వీనర్ గోలి శ్రీనివాస్,కోదాటి కళావతి నిట్ట అరుణ సుందరి,బాబు కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

## రేచపల్లిలో ఘనంగా పోషణ పక్షం కార్యక్రమం

**(చంద్రశేఖర్, ప్రజాతీర్పు సారంగాపూర్) ఏప్రిల్18**



సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా 0 నుండి 6 సంవత్సరాల పిల్లల పోషణ, ఆరోగ్యం, మెదడు అభివృద్ధి పై తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రులు ముఖ్యంగా తండ్రులు సంరక్షకులు చురుకుగా పాల్గొనాలని అ ది, కా ం ం ల ం సూచించారు. పిల్లలలో భాషాభివృద్ధి కోసం నానమ్మలు, తాతయ్యలు కథలు చెప్పాలని, ప్రతిరోజు పోషకాహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించగా, ఆరు నెలల పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ప్రీ-స్కూల్ పిల్లలకు అసెస్మెంట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాస మహేష్ గారు, పంచాయతీ సెక్రెటరీ రామడుగు సంతోష్, వార్డ్ మెంబర్లు మోత్కూరి రమేష్, భోదనపు ఆనంద, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోడ రెడ్డి, సూపర్వైజర్ లత, ఏఎన్ఎం శారద, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, తల్లులు, పిల్లలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్‌లో బిల్లును అడ్డుకోవడం సిగ్గుచేటు

### యూపీఏ కూటమిపై కమలదళం ఫైర్

**జమ్మికుంట, ఏప్రిల్ 18 (ప్రజాతీర్పు)**

పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ 33% బిల్లుకు కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు వ్యతిరేకంగా ఓటు వేసి అడ్డుకోవాడాన్ని నిరసిస్తూ జమ్మికుంట పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో చేసి కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ, మండల అధ్యక్షులు కొలకాని రాజు, దొంతరవేన రమేష్ యాదవ్, నిరుపరాణి, కేస స్వరూప మాట్లాడుతూ..ఎన్నో ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ కోసం ఎదురుచూస్తున్న మహిళలకు కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకునేందుకు అన్ని పార్టీలు ఒక్కటై బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసి మహిళలపై రాహుల్ గాంధీకి ఉన్న సామాజిక వివక్ష చూపించి, ఉద్యోగ, విద్య, రాజకీయాల్లో వివక్ష చూపడం కాంగ్రెస్ పార్టీకి అలవాటై పోయిందని, కాంగ్రెస్ పార్టీలో ఉన్న మహిళలు కాంగ్రెస్ వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు, రాజకీయ, సామాజిక నిర్ణయాల్లో మహిళల అభిప్రాయాన్ని పట్టించుకోకపోవడం యూపిఏ కూటమికి సిగ్గుచేటు అని తెలిపారు. ప్రతి గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులను మహిళలు అడ్డుకొని తమ నిరసన తెలపడానికి మహిళా లోకం సిద్ధంగా ఉందని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ఏది ఏమైనా నరేంద్ర మోడీ మహిళా రిజర్వేషన్ బిల్లును రానున్న రోజుల్లో అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, ఆకుల రాజేందర్, రాజేష్ ఠాకుర్, ఆడువాల శ్రీధర్, కొమ్ము అశోక్, రాకేష్ ఠాకూర్, పూల్లూరి ఈశ్వర్, గుర్రం పరుశురాం, ఆకుల తిరుపతి, మహిళా మోర్చ అధ్యక్షురాలు గంగా భవాని, తుర్పాటి శంకర్, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, పూల్లూరి ప్రశాంత్, తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలవద్దకే ప్రభుత్వం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- రైతులంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి ) ఏప్రిల్ 18:**

ధర్మపురి నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి "ప్రజల వద్దకే ప్రభుత్వం" అనే నిదాంతంతో గ్రామాల్లోకి వస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రూ. కోటి 74 లక్షల తో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేసి, ధర్మారం వ్యవసాయ మార్కెట్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ తో కలిసి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మారం మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు ఇవ్వడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు. ధర్మారం ప్రాంతంలోని విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలని లక్ష్యంతో ధర్మారం మండలం ఎర్రగుంటపల్లి లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. మండల కేంద్రంలోని ఎస్టీ మినీ గురుకుల పాఠశాలను పదవ తరగతి వరకు అప్ గ్రేడ్ చేశామని పదో తరగతి వరకు మినీ గురుకుల పాఠశాలలో సీట్లు 25 శాతం,ఇతర వర్గాలకు 75శాతం ట్రైబల్ విద్యార్థులకు కేటాయిస్తామని మంత్రి స్పష్టం చేశారు.ధర్మారం మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని యువత వివిధ రకాల క్రీడల్లో రాణించడానికి మిని స్టేడియం ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో రైతులను ఏనాడు పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో రైతులకు రాయితీ ద్వారా పనిముట్లను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ధర్మారం మండలంలోని 61 మంది రైతులకు రూ.18.24 లక్షల విలువైన వ్యవసాయ పరికరాలను ఈ సందర్భంగా మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మండల ఎంపీడీవో సుమలత, తహసిల్దార్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లా నాయక్, ధర్మారం సర్పంచ్ ద్యాగేటి రాజేశ్వరి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సంగ రంజిత్ కుమార్ యాదవ్, ద్యాగేటి ఉదయ్ కుమార్ యాదవ్, దేవి జనార్ధన్, జంగ మహేందర్ యాదవ్, ఒరేం చిరంజీవి, సోగాల తిరుపతి, దేవి అఖిల్, పాలకుర్తి రాజేశం గౌడ్, కొడారి హన్మయ్య, వేల్పుల నాగరాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వే హానరోరియం చెల్లించాలి

**(పొనకంటి ఉపేందర్ రావు, ప్రజాతీర్పు టేకులపల్లి) ఏప్రిల్ 18**

టేకులపల్లి :భద్రాది కొత్తగూడెం జిల్లా రాష్ట్ర ప్రభుత్వం 2024 నవంబర్ లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే విధులలో పాల్గొన్న ఎన్యుమరేటర్స్ కు నేటి వరకుహానరోరియంచెల్లించకపోవడంవిచారకరమని, వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్,పిఆర్టియు టీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ మోతిలాల్ నాయక్, టీజీటీటీఎఫ్ మండల అధ్యక్షులు బాదావత్ పూల్ సింగ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ లోని రైతు వేదికలో ఉపాధ్యాయులకు జరుగుతున్న 2027 సెన్సస్ విధుల శిక్షణా తరగతులలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో వారు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యాయులతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయించుకొని వారికి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున చెల్లించవలసిన హానరోరియం ఒకటిన్నర సంవత్సరాలు అయినప్పటికీ చెల్లించకపోవడంబాధాకరమని, వెంటనేచెల్లించాలని,రాష్ట్రం మొత్తం మీద సుమారు 50 కోట్ల రూపాయలు మాత్రమే అవుతున్నప్పటికీ వాటిని సర్దుబాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వం చేయడం లేదని,ఇది ప్రభుత్వానికి పెద్ద భారం కాదని ఉపాధ్యాయ సంఘాలు అనేకసార్లు ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ చెల్లిస్తామని చెబుతూ చెల్లించకుండా ఉండడం సరైనది కాదని అన్నారు.వెంటనే చెల్లించకపోతే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు.

## మహిళలు, చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి

**(వైయాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్.18**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో..మహేశ్వరం ప్రాజెక్టు (ఐసిడిఎస్) పరిధిలోని తుక్కుగూడ సెక్టార్‌లో పోషణ పక్షవాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఇందిరా, శ్రీదేవి, జ్ఞానేశ్వరి, సబిత, శ్రీలత, విద్యావతి, బిక్షమమ్మ, ఎంపీఓ శైలజ,సిడిపిఓ శాంతిశ్రీ పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పోషణ పక్షవాడ అనేది మహిళలు మరియు పిల్లల పోషకాహార స్థితిని మెరుగుపరచేందుకు ప్రభుత్వం చేపట్టిన 15 రోజుల జాతీయ ప్రచారం.2026లో 8వ ఎడిషన్ ఏప్రిల్ 9 నుండి 23 వరకు జరుగుతోంది.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ ఏడాది కార్యక్రమం "మొదటి 6 ఏళ్లలో మెదడు అభివృద్ధిని గరిష్టం చేయడం" అనే అంశంపై దృష్టి సారించింది. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు సరైన పోషకాహారం అందించడం,సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజూ తగినంత నీరు తాగడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు.అలాగే పోషణ ట్రాకర్ యాప్ ద్వారా లబ్ధిదారుల నమోదు, పర్యవేక్షణ చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల సందర్శన, పోషకాహార విందులు, చిన్నారుల మెదడు అభివృద్ధికి ఆటల ఆధారిత విద్యా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ స్థాయిలో పోషకాహారంపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా అధికారులు తెలిపారు.



## గొల్లపెల్లి మండల ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షునిగా ముత్యాల స్వామి ఏకగ్రీవ ఎన్నిక

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 18**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షునిగా శనివారం 18 ఏప్రిల్ రోజున గొల్లపెల్లి మండల ఉపసర్పంచ్ ఫోరమ్ అధ్యక్షునిగ ముత్యాల స్వామి గారిని గొల్లపెల్లి కి చెందిన వివిధ గ్రామ ల ఉప సర్పంచ్ లు అందరూ ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది. నా మీద నమ్మకం ఉంచి నన్ను గెలిపించినందుకు ఈ ఎన్నిక పట్ల నాకు వున్నా మరింత బాధ్యత పెరిగిందని మరింత సేవ భావం, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తా అని నా మీద నమ్మకం ఉంచి నాకు ఇచ్చిన బాధ్యత సమర్థవంతంగా నిర్వహిస్తానని, హామీ ఇస్తున్నాను అని అన్నారు. నా ఎన్నిక కు కృషి చేసిన గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి గారు, మార్కెట్ చైర్మన్ భీమా సంతోష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడశీ జరిగింది. ఇట్టి ఎన్నిక కార్యక్రమం లో కాంగ్రెస్ గొల్లపెల్లి పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ రాఘవపట్నం సర్పంచ్ కాసారపు అరవింద్ గౌడ్,దట్నూర్ సర్పంచ్ బేక్కం గంగన్న,గోవిందుపల్లి సర్పంచ్ మ్యాక స్వామి.కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ రెవెళ్ల సత్తన్న,మాజీ సర్పంచ్ రెవెళ్ల లింగన్న,ఇశ్రాజపల్లి మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్,అబ్బపూర్ మాజీ సర్పంచ్ పురాంశెట్టి వెంకటేశం, ఇశ్రాజపల్లి మాజీ ఉపసర్పంచ్ కొండా వెంకటేష్ గౌడ్ వివిధ గ్రామాల నూతన సర్పంచులు,ఉప సర్పంచ్ లు శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ కు బయలుదేరిన తెలంగాణ ఉద్యమకారులు

**(మదు, సూర్యాపేట ఏప్రిల్ 18 (ప్రజాతీర్పు)**



తెలంగాణ ఉద్యమకారుల విస్తృత స్థాయి సమావేశం సదస్సుకు కోదాడ నుండి గుండెపంగు రమేష్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి హైదరాబాద్ బయలుదేరిన ఉద్యమకారులు.ఈ కార్యక్రమంలో కుక్కడపు బాబు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కోదాడ మండల అధ్యక్షులు కోళ్లూరి వెంకటేశ్వర్లు, మునగాల మండల అధ్యక్షులు పోలంపల్లి వెంకటేశ్వర్లు,అనంతగిరి మండల అధ్యక్షులు ధారావత్ సైదులు,తొలి దశ మలిదశ ఉద్యమకారులు ఏనుగుల యల్లేశ్వరరావు,ఎస్ కే మీరా, కరుణాకర్, బచ్చు రాజ్యం,సత్యనారాయణ,బొమ్మగంటి వీరబాబు,రాములు, అంబాల వెంకటి,నాగేశ్వరరావు, యాదాద్రి తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 18**



వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వేంపల్లి లో గల జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయ ఆవరణలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి జిల్లా రవాణా అధికారి సిహెచ్. రంజిత్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఆటో, లారీల డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో దాదాపు 200 మంది డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు, కంటి అద్దాలు అందించడం జరిగిందని తెలిపారు. రోడ్లపై ప్రయాణించే సమయంలో రక్షణ ముఖ్యమని, ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో వేగ పరిమితి అనుసరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని తెలిపారు. ప్రజల రక్షణలో భాగంగా వాహనదారులు ఎలాంటి కంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని, వాహనాలు నడిపే వారికి కంటిచూపు అత్యవసరమని, కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో అవసరం ఉన్నవారికి శస్త్రచికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. జిల్లాలో రహదారులపై లైట్లు, బ్లైండ్ స్పాట్లను గుర్తించి తగు ఏర్పాట్ల చేయడం జరుగుతుందని, సిగ్నల్ వ్యవస్థలను ఏర్పాటు చేసి వాహనాలను నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. అనుభవానికి, ప్రమాదానికి సంబంధం లేదని, వాహనం నడిపి సమయంలో ఏకాగ్రతతో నడపాలని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, రాంగ్ రూట్ లో వాహనం నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు ు పాల్గొన్నారు.

# జగిత్యాల సభ బీఆర్ఎస్ బహిరంగ సభనా..?

- మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేరిక సభనా..?
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 18.**



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 20వ తేదీన నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ మీటింగ్ జీవన్ రెడ్డి చేరిక సభనా..? బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభనా..? ప్రకటించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మోతే రోడ్ లోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజంగి నందయ్య, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ,మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణితో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఎక్కడ బహిరంగ సభలు ఏర్పాటు చేసుకున్న తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. ఈనెల 20వ తేదీన జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే సభపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు క్లారిటీ ఇవ్వాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అడ్డగోలుగా అక్రమ సంపాదన చేసిన డబ్బుతో జగిత్యాల సభకు జన సమీకరణ చేస్తున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. కేవలం 12వేల నుండి 15వేల మందితో సభ నిర్వహించుకునే స్థలంలో నియోజకవర్గానికి ఒక ఇన్ చార్జీని నియమించి జన సమీకరణ చేస్తున్నారని మంత్రి అన్నారు. సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి పార్టీ వీడడం బాధాకరంగా ఉందని మంత్రి అన్నారు. పార్టీ వీడుతున్న జీవన్ రెడ్డి గారు చేస్తున్న ఆరోపణలను మంత్రి ఖండించారు. బీఆర్ఎస్ పార్టీ గొప్పగా పనిచేసిందని జీవన్ రెడ్డి అంటున్నారని మరి బీఆర్ఎస్ పార్టీ గొప్పగా పని చేస్తే 2023 ఎన్నికల్లో ప్రజలు ఎందుకు ఓట్లు వేయలేదని మంత్రి ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో ఒక ఎంపీ స్థానంలో బీఆర్ఎస్ పార్టీ గెలవలేదని, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి సాధించిందని, పంచాయతీ ఎన్నికల్లో మున్సిపల్ ఎన్నికల్లో సైతం అధికార కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు సాధించిందని మంత్రి వివరించారు. జీవన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించడం తగదని ఎందుకు రేవంత్ రెడ్డి దిగిపోవాలని మంత్రి ప్రశ్నించారు.మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండ శంకర్, కొత్త మోహన్ తదితరులు ఉన్నారు.



## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా శంకర జయంతి మహోత్సవాలు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 18:**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో శంకర జయంతి మహోత్సవాలు వైభవంగా నిర్వహించబడుతున్నాయి. ఈ మహోత్సవాలు వైశాఖ శుద్ధ పాడ్యమి నుండి పంచమి వరకు ఐదు రోజులపాటు కొనసాగనున్నాయి. మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజు స్వస్తి పుణ్యాహవాచనం నిర్వహించబడింది. అనంతరం మూలమూర్తులైన లక్ష్మీ గణపతి స్వామివారికి అధర్వశీర్ష పఠనంతో ఐదు రోజులపాటు అభిషేకాలు జరుగనున్నాయి. శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించబడుతుంది. అలాగే రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి దేవాలయ అర్చకులు ఆంతరంగికంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉపనిషత్ భాష్య పారాయణం, వేద పారాయణాలు, ఇతర విశిష్ట పారాయణాలు కూడా నిర్వహించబడుతున్నాయి. ప్రతిరోజూ సాయంకాలం శంకర విజయము పై ప్రవచన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహోత్సవాల చివరి రోజు అయిన పంచమి నాడు సాయంకాలం వేద సదస్సు నిర్వహించబడుతుంది. అలాగే వైశాఖ మాస విశిష్టతను పురస్కరించుకుని వసంతోత్సవ పూజలు నిర్వహించి ఉత్సవాలను ఘనంగా ముగించనున్నారు. ఇట్టి కార్యక్రమాలు రాజన్న ఆలయం అభివృద్ధిలో భాగంగా ఆలయ అర్చకులు ఏకాంతంగా నిర్వహిస్తున్నారు.

## మహిళ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడం దురదృష్టకరం

బిజెపి నాయకులు మామిడిపెల్లి ప్రసాద్

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 18**



పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు వ్యతిరేకించడం దురదృష్టకరమని బిజెపి ఎండపల్లి మండల నాయకులు మామిడిపెల్లి ప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టితో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించి 50% సీట్లు పెంచి చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలని రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెడితే కాంగ్రెస్,దాని మిత్రపక్షాలు తమ వక్రబుద్ధిని ప్రదర్శించి మహిళలపై వారి చిత్తశుద్ధిని బయటపెట్టాయన్నారు. మహిళా సాధికారత గురించి కాంగ్రెస్ నాయకులు వేదికలపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం తప్ప, మహిళా సాధికారతపై వారికి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్,దాని మిత్రపక్షాలకు మహిళా లోకం చేతుల్లో సరైన గుణపాఠం తప్పదని ప్రసాద్ హెచ్చరించారు.



## బాధిత కుటుంబాలకు పరిహారం అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 18**

విద్యుత్ ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబానికి రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం చెక్కులను అందజేశారు. ధర్మపురి మండలం రాయపట్నం గ్రామానికి చెందిన గటిక చిన్నయ్య మూడు సంవత్సరాల క్రితం విద్యుత్ షాక్ తో మరణించడంతో చిన్నయ్య భార్య గటిక అమ్మాయికి రూ. 5 లక్షల పరిహారాన్ని రాయపట్నం గ్రామ పంచాయతీ వద్ద జరిగిన కార్యక్రమంలో శనివారం మంత్రి లక్ష్మణ్ కుమార్ అందజేశారు. వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామానికి చెందిన. రాపాక మహేందర్ గేదె విద్యుత్ షాక్ తో మరణించడంతో ప్రభుత్వం తరపున రూ 40 వేల పరిహారాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల జిల్లా ట్రాన్స్ కో ఎస్ఈ సుదర్శనం, డీఈ గంగారం, గ్రామ సర్పంచ్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## గుండారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

గ్రామ సర్పంచ్ తాళ్ళపెల్లి భీమయ్య గౌడ్

**సిద్దిపేట, ఏప్రిల్ 18 (ప్రజాతీర్పు)**



ఈ రోజు గుండారం గ్రామం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ దృశ్యం ఎంతో ఆకర్షణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు తమ చేతులతో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను అందంగా అలంకరించిన స్టాళ్లతో ప్రదర్శిస్తూ, పెద్దలకు వాటి ప్రత్యేకతలు, పోషక విలువలు గురించి వివరించారు. పిల్లల ఉత్సాహం, వారి చురుకుదనం అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ తాళ్ళపెల్లి భీమయ్య గౌడ్ , పాల్గొన్నారు, విద్యార్థులు తయారు చేసిన వంటకాలను పరిశీలించి అభినందనలు తెలిపారు. పిల్లల ప్రతిభను గుర్తించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని సర్పంచ్ భూమయ్య గౌడ్ అభిప్రాయపడ్డారు..ఈ .కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉండ్రాళ్ళ తిరుపతి , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగవేణి , ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు బొప్పెన లలిత,ఉపాద్యాయులు శ్రీనివాస్ , శిరీష,హరీష,మరియు పిల్లల తల్లిదండ్రులు హాజరై చిన్నారులను ప్రోత్సహించారు.

# 131 వ రాజ్యాంగ సవరణ పేరుతో సమైక్యవాదాన్ని బలహీనపరిచే డిలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిద్దాం

- డిలిమిటేషన్ తో మహిళా రిజర్వేషన్ల బిల్లుకు లింకు పెట్టడం అన్యాయం
- ఎం సి పి ఐ యు పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపు

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 18**




ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోనీ ఎంసిపిఐయు పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డి లిమిటేషన్ బిల్లుకు వ్యతిరేకంగా అత్యవసర సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, మాట్లాడుతూలి కేంద్ర ప్రభుత్వం హడావిడిగా ప్రవేశపెట్టిన మహిళ రిజర్వేషన్ బిల్లును లింకు పెట్టుకుని నియోజకవర్గాలను తమకు అనుకూలంగా పెంచుకొని 2029 ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నాలకు పార్లమెంటులో అడ్డుకట్ట పడిందన్నారు మహిళా రిజర్వేషన్ బిల్లు అనే సెంటిమెంటుతో ప్రచారం చేసిన తమ రాజకీయాన్ని లక్ష్యం నెరవేర్చేందుకు ప్రధానమంత్రి కేంద్ర ప్రభుత్వం చేసిన పచ్చికలు పారలేదన్నారు పార్లమెంటు సాక్షిగా ఎన్డీఏ కుట్రలను ఎండగట్టి మహిళా రిజర్వేషన్ బిల్లుతో తీసుకొచ్చిన డీలిమిటేషన్ బిల్లుల కుట్రలను,బయటపెట్టిందన్నారు మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు కు ఎవరు వ్యతిరేకం కాదన్నారు మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో తీసుకొచ్చిన డీలిమిటేషన్ బిల్లు ల గురించి పెద్దగా చర్చ లేకుండా చేసినారని కేంద్ర పాలకులు చేస్తున్న తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాడాలన్నారు కేంద్ర ప్రభుత్వానికి అనుకూలమైన బీజేపీ రాష్ట్రాలలో 2011 జనాభా లెక్కల ప్రకారం పార్లమెంట్ సీట్లు పెంచుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది అన్నారు. దక్షిణ భారతదేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం పార్లమెంటు సీట్లు తగ్గే ప్రమాదం ఉందన్నారు 2026 జనాభా లెక్కల ప్రకారం పార్లమెంటు సీట్లు దక్షిణ భారతదేశంలో పెంచాలని ఎంసిపిఐయు పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి డీలిమిటేషన్ బిల్లు ప్రకారం అన్యాయం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ నాయకులు పాల్గొన్నారు



## మోదీ ప్రజా వ్యతిరేక విధానాలపై 'మహా ధర్నా'

ఇందిరా పార్క్‌కు తరలిన వేములవాడ యూత్ కాంగ్రెస్ నేతలు

**(నారకట్ల మధు , ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల ) ఏప్రిల్ 18**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి పిలుపు మేరకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి వేములవాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ నాయకత్వంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కో-ఆర్డినేటర్లు, పట్టణ నాయకులు మరియు ముఖ్య కార్యకర్తలు ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ ప్రధాని మోదీ, అదానీ మరియు ట్రంప్ మధ్య జరిగిన రహస్య వ్యాపార ఒప్పందాల వల్ల దేశ ప్రయోజనాలకు విఘాతం కలుగుతోందని విమర్శించారు. ముఖ్యంగా భారత వ్యవసాయ మార్కెట్‌ను కుప్పకూల్చేలా నిర్ణయాలు తీసుకోవడం, పాడి రంగాన్ని విదేశీ సంస్థలకు విక్రయించడం మరియు 140 కోట్ల భారతీయుల వ్యక్తిగత డేటాను విదేశీ శక్తులకు అమ్మడం వంటి చర్యల ద్వారా జాతీయ సార్వభౌమాధికారాన్ని ప్రధాని మోదీ తాకట్టు పెట్టారని మండిపడ్డారు. స్థానిక పరిశ్రమలు మరియు ఎంఎస్ఎంఈలపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోందని, సామాన్యుల ఆవేదనను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ తన పోరాటాన్ని ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువజన కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పార్కిన్సన్స్ వ్యాధిపై ప్రజల అవగాహన కార్యక్రమం

**చింతల్ /బాలానగర్ ఏప్రిల్ 18 (ప్రజా తీర్పు)**

సిప్లే కంపెనీ సౌజన్యంతో ఆర్ఎంసి హాస్పిటల్ ఎండీ రమేష్ ఆధ్వర్యంలో పార్కిన్సన్స్ వ్యాధిపై ప్రజల అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ అవగాహన ర్యాలీ బాలానగర్ నుండి ఫతే నగర్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ ఎండీ రమేష్ మాట్లాడుతూ పార్కిన్సన్స్ వ్యాధి ఒక నర సంబంధిత వ్యాధి అని, ముఖ్యంగా వృద్ధుల్లో ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. చేతులు, నరాలు కంపించడం, నడవడంలో ఇబ్బందులు, శరీర కదలికలు మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానికులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ జెండా వందనం

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 18.**

కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ముకేశ్ కన్నా ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ జెండా వందనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి.లక్ష్మణ్ కుమార్ , గాజంగి నందయ్య ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి విజయాలను చేకూర్చటంలో కాంగ్రెస్ సేవాదళ్ కీలక పాత్ర పోషిస్తుందని కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణకు మారుపేరు కాంగ్రెస్ సేవాదళ్ అని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల. వాణి శ్రీనివాస్, పిసిసి సభ్యులు గిరి. నాగభూషణం,పట్టణ అధ్యక్షులు కొత్తమోహన్, పీసీసీ సెక్రటరీ బండ శంకర్, మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మన్సూర్ గారు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ కరివేపాకు

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు హైదరాబాద్) ఏప్రిల్ 18:**



ఇది మట్నక్క ఉపేందర్ పెరటి తోటలో కనిపించిన అరుదైన ప్రేమ కరివేపాకు అంటున్నారు. మేడ్చల్ జిల్లా జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ ఘట్కేసర్ సర్కిల్ అన్నోజిగూడ కేఎల్ మహేందర్ నగర్ లో కనిపించిన అరుదైన ప్రేమ కరివేపాకు. ఈ ఆకు చూసిన కాలనీవాసులంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇది జన్యుపరమైన కారణం వల్ల ఏర్పడ్డ కవల కరివేపాకు.



# తూతూ మంత్రంగా తనిఖీలు.. అస్తవ్యస్తంగా పనులు !!

**భైంసా,ఏప్రిల్ 18 (ప్రజాతీర్పు)**

గ్రామాల్లో మండల స్థాయి అధికారులు తూతూ మంత్రంగా పరిశీలనలు చేస్తుండడంతో పంచాయతీల్లో పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. నర్సరీల నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్లు, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు,పల్లె ప్రకృతి వనాలు మండల స్థాయి అధికారుల పరిశీలన లోపం వల్లే అధ్వాన్నంగా మారుతున్నాయని గ్రామీణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని జూమ్డా, రాజురా, వీర్గం గ్రామాల్లో జరిగిన పనులను పరిశీలిస్తే జిల్లా అధికారులు ఆశ్చర్యపోవాల్సిందేనని అంటున్నారు.రాజురా నర్సరీలో మొక్కలు లేని ఖాళీ బెడ్లు,నాశనం చేసిన పల్లె ప్రకృతి వనం చెట్లు, జూమ్డాలో అస్తవ్యస్తంగా ఉన్న వైకుంఠధామ పనులు, సెగ్రిగేషన్ షెడ్లు, వీర్గంలో ఫెన్సింగ్ లేని నర్సరీ పెంపకం పనులు చూస్తే తనిఖీ చేసే అధికారుల పనితీరు స్పష్టంగా తెలుస్తుందని ప్రజలు అంటున్నారు.పనిచేసే పంచాయతీ సెక్రటరీల పనితీరును పర్యవేక్షించే స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, ఎంపీవోలు ఈ పరిస్థితిని గమనించలేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.జిల్లా అధికారులు పనులను సమగ్రంగా పరిశీలించి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



# బాధిత రైతు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీపీ జి వి రమణారావు

**భైంసా, ఏప్రిల్ 18 (ప్రజా తీర్పు)**

నిర్మల్ జిల్లా కుంటాల మండలం విట్టపూర్ గ్రామం లో ఇటీవల సంభవించిన పలువురి రైతులపంటలు పూర్తిగా దగ్ధమఅయ్యాయి.ఈ నేపథ్యంలో కుంటాల మండలం మాజీ ఎంపిపి జి వి రమణారావు బాధిత రైతులను పరమర్శించి,నష్ట పరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.విట్టపూర్ గ్రామం లో జరిగిన అగ్ని ప్రమాదంలో రాజశేఖర్, గంగయ్యకు చెందిమొక్కజొన్న పంటతో పాటు సంతోష్ అనే రైతు జొన్న పంట అగ్నికి ఆహుతి అయింది. దీంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారు.ఈ ఘటన పై స్పందించిన కుంటాల మాజీ ఎ ఎంపిపి జి వి రమణారావు బీజేపీ జిల్లా నాయకుడు శనివారం ఘటన స్థలాన్ని సందర్శించి దగ్ధమైన పంట పొలాలను పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతులకు జరిగిన నష్టాన్ని సంబంధించిన అధికారుల దృష్టికీ తీసుకెళ్లి,వారికీ తగిన నష్టాపరిహారం అందేలా కృషి చేస్తానని రమణారావు భరోసా ఇచ్చారు.ప్రభుత్వం వెంటనే సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు విజ్ఞాప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్ బీజేపీ నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.విట్టపూర్,పంచికల్ పడ్, గ్రామల ప్రజలు రైతులు పాల్గొని బాధిత రైతు కుటుంబాలకు మద్దతు తెలిపారు.




# హెచ్ పి వి. వాక్సిన్ ను సద్వినియోగం చేసుకోండి

## సులానగర్ పీహెచ్ సీ డాక్టర్ కంచర్ల వెంకటేష్

**(పొనకంటి ఉపేందర్ రావు, ప్రజాతీర్పు టేకులపల్లి) ఏప్రిల్ 18**

టేకులపల్లి :సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ లో 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు వయస్సు గల 27 మంది బాలికలకు భవిష్యత్తులో గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్ రాకుండా ఉండడానికి హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ వేయడం జరిగింది ఎన్నో పరీక్షల అనంతరం అత్యంత సురక్షితమైన మరియు ఖరీదైన ఈ వ్యాక్సిన్ ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందిస్తున్నాయి అని ఈ వ్యాక్సిన్ వల్ల సర్వైకల్ క్యాన్సర్ రిస్క్ చాలా వరకు తగ్గుతుంది అని హెచ్. పి .వి .వైరస్ ఇన్ఫెక్షన్ నుండి రక్షిస్తుంది తద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని ప్రస్తుతం 14 సంవత్సరాలు నిండిన బాలికలకు మాత్రమే అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా ఈ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని లబ్ధిదారులైన బాలికలు అందరూ ఉపయోగించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ కోరారు.

# సోషల్ మీడియాలో కామెడీ చేసి దాడి చేసిన వ్యక్తి రిమాండ్

**సిరిసిల్ల బోయిన్పల్లి ఏప్రిల్ 18 (ప్రజాతీర్పు)**



సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడమే కాకుండా బాధితునిపై దాడి చేసిన వ్యక్తిని రిమాండ్ కు తరలించామని ఎస్సై రమాకాంత్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం స్తంభం పల్లి గ్రామానికి చెందిన అక్కనపల్లి అశోక్ పై అక్కనపల్లి కరుణాకర్ అనే వ్యక్తి అశోక్ మనోభావాలు దెబ్బతీసేలా సోషల్ మీడియా వాట్సాప్ లో కామెంట్ చేశాడు. అంతటితో ఆగకుండా శుక్రవారం అశోకుని నానా బూతులు తిడుతూ కొట్టాడు. అశోక్ ఫిర్యాదు మేరకు కర్ణాకర్ ను శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..... ఎవరైనా సరే సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు దూషించుకున్న అసత్య మత ప్రచారాలు చేసిన ఇతరులను రెచ్చగొట్టే పోస్టులు చేసిన ఎప్పటికప్పుడు వాట్సాప్ సోషల్ మీడియా పై నిగా ఉంటుందని, శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# పెద్దకోడూరు గ్రామం లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట ఏప్రిల్ 18 (ప్రజాతీర్పు)**

- పెద్దకోడూర్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ అర్హులైనవారికి మరి కొంతమందికి ఈ సంవత్సరం ఇళ్లు మంజూరుచేస్తాం.
- కొత్త రోడ్లు ఇవ్వకపోయినా.. కనీసం బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్లనైనా పూర్తిచేయాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశాను. గతంలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద రూ.50 లక్షలతో జెడ్పీ హైస్కూల్ బిల్డింగ్ నిర్మించుకున్నాం.
- పాలిటెక్నిక్ కాలేజీ కూడా మంజూరు చేసుకొని మంచి భవనం కట్టాం.
- రూ.30 లక్షలతో అంగన్‌వాడీ భవనాలను నిర్మించుకున్నాం.
- రూ.25 లక్షలతో గ్రామ పంచాయతీ ఆఫీసు కట్టుకున్నాం.
- రూ.10-15 లక్షలతో మహిళా సంఘ భవనం, స్మశాన వాటిక, బతుకమ్మ పండుగ నిర్వహణ కోసం చెరువును, చెరువు కట్టను బ్రహ్మాండంగా డెవలప్ చేసుకున్నాం. మెట్లను అందుబాటులోకి తెచ్చుకున్నాం.
- గౌడ్‌ల కోసం మంచి ఫంక్షన్ హాల్ కట్టుకున్నాం.
- పదెకరాల్లో ఈత వనం, తాటి వనాలు పెడితే అవి ఇప్పుడు గీతకొచ్చి మీకు ఉపాధి కల్పిస్తున్నాయి.
- రూ.15 లక్షలతో రెడ్డి సంఘ భవనం నిర్మించి ఇచ్చాం.
- ముదిరాజ్‌ల కోరిక మేరకు పెద్దమ్మ గుడి కాంపౌండ్ వాల్‌ను పూర్తిచేస్తాం.
- ఎస్సీ మాదిగల కోసం మంచి కమ్యూనిటీ హాల్ కట్టినం.
- మాలలు తమకు కూడా సామాజిక భవనం కావాలని కోరుతూ దరఖాస్తు ఇచ్చారు. ప్రాధాన్యతా క్రమంలో



వారికీ కూడా మంజూరు చేపిస్తా...

- పెద్దకోడూర్ నుండి మందపల్లి రోడ్డును కూడా మంజూరు చేయించి ఆ పనులను కూడా త్వరలో ప్రారంభిస్తాం.
- కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మితోపాటు తులం బంగారం ఇస్తామని చెప్పి తుస్ చేశారు.
- అప్పట్లో దవాఖానకు పోతే కేసీఆర్ కిట్ వచ్చేది. ఇప్పుడు అది కూడా బంద్ అయింది.
- కేసీఆర్ గారు రూ.200 పెన్షన్‌ని రూ.2000 చేశారు. బీడీ కార్మికులకు కూడా ఇచ్చారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆ పెన్షన్‌ని రూ.4 వేలు చేస్తామని చెప్పింది. ఇప్పటికి రెండున్నరేళ్లు అయినా అతీగతీ లేకుండాపోయింది. దీంతో.. బీడీ కార్మికులకు ఒక్కొక్కరికి రూ.60 వేలు బాకీ పడింది.
- మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తామని ఊరించి ఊరించి మహిళలందర్నీ మోసం చేసింది.
- మన గ్రామం పరిశుభ్రంగా ఉండాలని, ప్రజలందరూ ఆరోగ్యంతో జీవించాలనే సదుద్దేశంతో తడి, పొడి చెత్తలను వేరుచేసేందుకు బుట్టల పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నాం.
- ఈ ప్రభుత్వం మక్కలను కొనట్లేదు. సన్‌ఫ్లవర్ కొనట్లేదు. దీనివల్ల చాలా మంది రైతులు బాధపడుతున్నారు.
- ప్రభుత్వం తో పోరాటం చేసి సన్‌ఫ్లవర్, మక్క రైతులకు న్యాయం చేసేందుకు ప్రయత్నం చేస్తా.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు పాలుగోన్నారు.

# వ్యాపారస్తులకు ఎలాంటి సమస్యలు ఉన్న మాకు తెలియజేయండి సిఐ రాఘవేందర్ రెడ్డి

## మహేశ్వరం స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాఘవేందర్ రెడ్డి



**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్.18**

మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం మరియు అనుబంధ సంఘాల వారితో మహేశ్వరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి. సబ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ గ్రామ సర్పంచ్ మునుగపాటి నవీన్ రోడ్డు సురక్ష అభియాన్ రహదారి భద్రత అభియాన్ 2026 ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ దుకాణదారుల తో మహేశ్వరం మెయిన్ చౌరస్తాలో ఏర్పాటుతున్న ట్రాఫిక్ ఇబ్బంది ఫుట్ పాత్ దుకాణములు. దుకాణములలో సిసి కెమెరాలు బిగించడం. ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న కూలీలతో అప్రమత్తంగా ఉండడం ఆన్లైన్ డబ్బులు సైబర్ మోసాల గురించి అప్రమత్తంగా ఉండాలని ఏమైనా లావాదేవీలలో అనుమానం వచ్చినప్పుడు 1930 కు సమాచారం ఇవ్వాలని పోలీసులు అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్. ఉప సర్పంచ్ జోరల రమేష్. గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు టిOగరికారి బేబీ మక్కాజి. కాకి పరమేష్ ముదిరాజ్. ఆకుల వీరీ బాబు. మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం అధ్యక్షులు ఒగ్గు శ్రీశైలం. ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ సలీం. మొలగశి మహేష్. శంకరి మహేందర్ జల్లెల శివకుమార్ . ప్రధాన కార్యదర్శి పులిపాటి శ్రీనివాస్. కార్యదర్శులు కాకి రాజేష్ ముదిరాజ్ . వేములకొండ ప్రసాద్ చారి.కోశాధికారి గాజుల శ్రీనివాస్. ఉప కోశాధికారి కడెమోని బాలయ్య. ప్రచార కార్యదర్శులు షేక్ హాజీ బాబా. పులిగిల్ల బాలా చారి. కార్యదర్శులు కాకి రాజేష్ ముదిరాజ్. ఫుడ్ యూనియన్ అధ్యక్షులు షేక్ అలీ. ఉపాధ్యక్షులు రమేష్. టైలర్ యూనియన్ అధ్యక్షులు తాళ్ల నాగలింగం.మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ పాండురంగయ్య. ప్రధాన కార్యదర్శి మోదిని శివప్రసాద్. బైక్ మెకానిక్ అండ్ ఆటోమొబైల్స్ యూనియన్ అధ్యక్షులు మంకాల రామచంద్రయ్య ముదిరాజ్. హెయిర్ సెలూన్ యూనియన్ అధ్యక్షులు దూసకంటి మైసమ్మ రాజ్. వెల్డింగ్ షాప్స్ యూనియన్ అధ్యక్షులు పులిగిల్ల వెంకటేష్ చారి. ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాఘవేందర్. సభ్యులు షేక్ ఇస్మాయిల్ ఎలక్ట్రికల్స్ అండ్ హార్డ్వేర్ యూనియన్ అధ్యక్షులు ఆల్లె సుధాకర్ సభ్యులు షేక్ ఖాజా. భీమనపల్లి రాజేష్. మహమ్మద్ రిజ్వాన్ వర్తక సంఘం సభ్యులు భీమనపల్లి శ్రీనివాస్. పెద్దమ్మ వెంకటేష్. మొబైల్ షాప్ యూనియన్ సభ్యులు కౌకుంట్ల శేఖర్. కౌకుంట్ల శ్రీనివాస్. టర్న్ పంచర్ యూనియన్ అధ్యక్షులు గాండ్ల శేఖర్. సభ్యులు సేవాక్. మొహమ్మద్ ఖదీర్. మహమ్మద్ ఉస్మాన్ పాషా. వెల్డింగ్ షాప్ సభ్యులు సయ్యద్ బషారత్ అలీ. కిరాణా షాప్ సభ్యులు గడ్డమీది ఆనంద ప్రభాకర్. మంచుకొండ నవీన్. ప్రధాన కార్యదర్శి. సభ్యులు రమేష్. పెద్దమ్మ శ్రీనివాస్. మెకానిక్ అప్ప. వివిధ సంఘాల నాయకులు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు.

# రైతు భరోసా విడుదల కార్యక్రమం విజయవంతం చేయాలని మంత్రి శ్రీధర్ బాబు పిలుపు

**మంథని, ఏప్రిల్18 (ప్రజా తీర్పు)**



మంథని లోని క్యాంప్ కార్యాలయంలో కాటారంలో ఈ నెల 20న నిర్వహించనున్న ముఖ్యమంత్రి రైతు భరోసా విడుదల కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అలాగే ఇతర మంత్రివర్గ సహచరులు, రాష్ట్ర నాయకులు పాల్గొనున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రైతు భరోసా పథకం రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మంథని, రామగిరి, కమాన్ పూర్, ముత్తారం, పాలకుర్తి మండలాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం సజావుగా జరిగేలా బాధ్యతలను కేటాయించి, ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు.

# మున్సిపల్ సమావేశంలో సమస్యల పై ప్రస్తావించిన వల్లపుదాసు కృష్ణ

## 19 వ వార్డ్ కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ

**(మదు, సూర్యాపేట ఏప్రిల్ 18 (ప్రజాతీర్పు)**



హుజూర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం రోజున సాధారణ మున్సిపల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో 19 వ వార్డ్ కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ మాట్లాడుతూ వార్డ్ లో నెలకొన్న నీటి సమస్యలు మరియు ఎండాకాలం లో ప్రజలకు నీటి కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.అలాగే మున్సిపల్ లే అవుట్లు కాపాడాల్సిన మనందరి బాధ్యత అంటూ సమావేశంలో గుర్తు చేశారు.పేద, మధ్య తరగతి కుటుంబాలకు సంబంధించిన వారు రిజిస్ట్రేషన్ చేయించుకోలేక అగ్రిమెంట్ పేపర్ పై రాయించుకున్న వారికి కూడా ఇంటి నెంబర్ కేటాయించాలని కోరారు.వార్డులో మిగిలి ఉన్న సి సి రోడ్లను పూర్తి చేయడానికి కృషి చేద్దాం అని చెప్పారు. వార్డు లలో నెలకొన్న వీధి కుక్కల బెడద వీలైనంత త్వరగా తొలగించాలి అని మున్సిపల్ అధికారులను కోరారు.

# భారతదేశంలోనే అత్యంత దయనీయ పరిస్థితిలో ఉన్నది దివ్యాంగుల సమాజమే

- బాధ్యత లేని ప్రభుత్వాలు, ఉద్యోగ ఉపాధి కల్పన లేక అణచివేయబడ్డ సమాజం.

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఏప్రిల్,18**

తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర విద్యార్థి ఉద్యమకారుల జేఏసీ నాయకుడు మొక్క ఉపేందర్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం ఆమోదించిన ఐక్యరాజ్యసమితి వికలాంగుల హక్కుల ఒడంబడిక లో కొన్ని ముఖ్యాంశాలు ఆర్టికల్ 13 అందరితో సమానంగా మెరుగైన న్యాయాన్ని పొందేందుకు ప్రభుత్వాలు వికలాంగులకు గ్యారెంటీ ఇవ్వాలి. పని హక్కు ఆర్టికల్ 27 ప్రకారం పని చేసే చోట స్వేచ్ఛ తగిన వసతులు గౌరవము రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వానిదె. ఆర్టికల్ 29 ప్రకారం ఇతరులతో సమానంగా వికలాంగుల కు రాజకీయ హక్కులు పొందేందుకు ప్రభుత్వాలు గ్యారెంటీ ఇవ్వాలి. దేశ ప్రజల రాజకీయ జీవితంలో సంబంధం ఉన్న సంఘాలు స్వచ్ఛంద సంస్థలు అలాగే రాజకీయ పార్టీల కార్యక్రమాలు నిర్వాణలో పాల్గొనేలా ప్రభుత్వం ప్రోత్సహించాలి. కానీ బాధ్యత లేని ప్రభుత్వాలవల్ల ఉద్యోగ ఉపాధి కల్పన లేక అణచివేయబడ్డ సమాజం

భారతదేశంలోనే అత్యంత దయనీయ స్థితిలో ఉన్న దివ్యాంగ సామాజిక స్థితికి ప్రధాన కారణం రాజకీయ రిజర్వేషన్ దక్కలపోవడమే అన్నారు. దీనికి ప్రధాన కారణం దివ్యాంగులకు చెందిన నాయకులు, రాష్ట్ర ప్రభుత్వాలు అని



ఆయన తెలిపారు. పైకి రిజర్వేషన్లు కల్పించాలని మాట్లాడుతూ.. గగ్గోలు పెడుతూ.. దివ్యాంగులను నమ్మిస్తూ, వంచిస్తూ, మోసం చేస్తూ, కాలం వెలుబుచుతూ, కాలయాపన చేస్తున్న ప్రభుత్వాన్ని కొంతమంది దివ్యాంగ నాయకులు ఎందుకు ప్రశ్నించడం లేదని, ధర్నా దీక్షలకు దూరంగా ఎందుకుంటున్నారో చెప్పాలన్నారు. గతంలో మేమే పోరాటాలు చేసి సాధించినామని చెప్పుకున్న గొప్ప గొప్ప నాయకులు ఇప్పుడు రోడ్డు ఎందుకు ఎక్కడం లేదని ప్రశ్నించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎలాగైతే పోరాటాలు చేశామట్ట.. అదే స్ఫూర్తితో దివ్యాంగ సంఘాలు ఏకమై పోరాడాలన్నారు.

గ్రామస్థాయిలో ఉన్న దివ్యాంగుల సంఘాలు, దివ్యాంగులు మేలుకుంటే తప్ప దివ్యాంగుల జాతి బాగుపడడం అసంభవం అని అన్నారు. యూనివర్సిటీలలో దివ్యాంగ పరిశోధక విద్యార్థులకు గైడ్/ మార్గదర్శకులుగా ఉండే ప్రొఫెసర్లు సైతం చిన్న చూపు చూస్తున్నారని, వికలాంగులకు పిహెచ్డీలు అవసరమా..? అంటూ చిన్నచూపు చూస్తూ.. వారికి గైడెన్స్ సరిగా ఇవ్వకుండా ఎంత ప్రాధేయబడి అడిగినా అరాచకం అంటూ బెదిరిస్తూ పిహెచ్డీలు పూర్తి చేయడం లేదని, కొత్త ప్రొఫెసర్లు దివ్యాంగులకు అవకాశం కల్పించాలని ఇక్కడ కుల రాజకీయాలు నడుస్తున్నాయని వాపోయారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎలాగైతే పోరాటాలు చేశామట్ట.. అదే స్ఫూర్తితో దివ్యాంగ సంఘాలు ఏకమై ఐక్యమత్యంతో పోరాడాలన్నారు. పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్నాడు అన్నాడు కారల్ మార్క్స్, మరి దివ్యాంగులు సైతం హక్కులు సాధించాలంటే రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి దాపురించింది.

# అర్హులైన జర్నలిస్టులకే అక్రిడిటేషన్లు

- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 18(ప్రజాతీర్పు ):**



జిల్లాలో నిబద్ధతతో పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పాటైన జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, అర్హత గల ప్రతి విలేకరికి కార్డు అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ), కమిటీ సభ్యులపై ఉందన్నారు. అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవోలోని మార్గదర్శకాలను కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా క్రిమినల్ నేపథ్యం ఉన్న వ్యక్తులు, ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి కార్డులు జారీ చేయకూడదని ఆమె ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని, త్వరలోనే జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ పూర్తిస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు అల్వాల హనుమంతు, కొండూరి రవీందర్, అల్లం అశోక్, ఆర్. మహేందర్, ఎం.ఏ. వసీం, రామెళ్ళ రాజేశ్వర్, సిరిపురం నాగరాజు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వారోత్సవాలు సమర్థవంతంగా నిర్వహించాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 18(ప్రజాతీర్పు ):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, ఈ నెల 20 వ తేదీ నుండి, 26 వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పలు శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, విద్యాలయాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, పెయింటింగ్ లాంటి పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు. వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. ప్రత్యేక నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. రైతు రిజిస్ట్రేషన్ వంద శాతం పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన - ప్రగతి -ప్రణాళిక కార్యాచరణలో ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజా భాగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని తెలిపారు. విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రేషన్ వంద శాతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు దయానంద్, అంబాజీ, శ్రీనివాస్, మోహన్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, డీఈవో భోజన్న, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, డిఎంహెచ్వో రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తీగలగుంటపల్లిలో ఐకెపి సెంటర్ ప్రారంభం

**కోహెడ ఏప్రిల్ 18 (ప్రజాతీర్పు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నిర్మల జయరాజ్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి తీగలకుంటపల్లి ఉపసర్పంచ్ రాగుల మహేష్, వార్డుభ్యులు పెరుగు సంజీవ రెడ్డి రేవోజు శంకర్ ఎర్రగుంటపల్లి మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్ తీగలకుంటపల్లి మాజీ సర్పంచ్ పొన్నాల శంకర్ మహిళా సంఘశీ అధ్యక్షురాలు కొమ్మిడి శారదా సిఏ శనిగరం పద్మ గ్రామస్తులు పాల్గొన్నారు.




## ధర్మపురి లో శాశ్వత కోర్టు భవనం ఏర్పాటు చేయాలి

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) ఏప్రిల్ 18:**

ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో శాశ్వత కోర్టు భవనాన్ని ఏర్పాటు చేయించాలని ధర్మపురి కోర్టు న్యాయవాదులు హైకోర్టు న్యాయమూర్తి రేణుక యారా కు వినతి పత్రం అందించారు. జగిత్యాల జిల్లా కోరుట్ల లో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి రేణుక యార ను ధర్మపురి కోర్టు న్యాయవాదులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ధర్మపురిలో శాశ్వత కోర్టు భవనం ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామడుగు రాజేష్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్, ఐఎల్‌పీఎ జిల్లా కార్యదర్శి జాజాల రమేష్, న్యాయవాది బత్తిని ఇంద్రకరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### కోహెడ ఏఎంసీ చైర్ పర్సన్ నిర్మల జయరాజు

**కోహెడ ఏప్రిల్ 18 (ప్రజాతీర్పు)**

ఐకెపి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ధాన్యాన్ని అమ్ముకోవాలని కోహెడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నిర్మల జయరాజ్ అన్నారు. సిద్దిపేట జిల్లాకోహెడ మండలం నాగసముద్రాల గ్రామమంలో శనివారం ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ఆమె గ్రామ సర్పంచ్ పెరుక సరిత - రామచంద్రం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడుతోందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలను కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్, భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు చింతలపల్లి జనార్ధన్ రెడ్డి, యాదగిరి, బస్వాపూర్ సర్పంచ్ లింగం నాయక్ మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్ నాగసముద్రాల ఉపసర్పంచ్ పర్వతం సారయ్య వార్డు సభ్యులు పద్మ కవిత శ్రీనివాస్ రెడ్డి స్వామి హమాలీ కార్మికులు రైతులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు చట్టబద్ధ పని వేళలు అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన కార్మిక సంఘాలు

**గోదావరిఖని ఏప్రిల్ 18,( ప్రజాతీర్పు):**




రామగుండం నగర పాలక సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు చట్టబద్ధమైన పని వేళలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాలు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించాయి. ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి) నగర కమిటీ అధ్యక్షుడు మద్దెల దినేష్, కార్యదర్శి ఎం.ఎ. గౌస్ శనివారం కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉద్యోగులకు నిర్దిష్ట పని వేళలు అమలు కావడం లేదని ఆరోపించారు. కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ (లోకల్ బాడీస్) తన ఇష్టానుసారంగా కార్యాలయ సమయాలు నిర్ణయించడం వల్ల ఉద్యోగులు రాత్రి 9 నుంచి 10 గంటల వరకు విధుల్లో కొనసాగాల్సి వస్తోందని తెలిపారు. ఉదయం 9 గంటలకు విధులకు హాజరైన సిబ్బంది విశ్రాంతి లేకుండా రాత్రి వరకు పనిచేయడం వల్ల తీవ్ర శారీరక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా మహిళా ఉద్యోగులు రాత్రివేళ ఇంటికి చేరడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి రవాణా సౌకర్యాలు అందుబాటులో లేక తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఎనిమిది గంటల పని విధానం అమల్లో ఉండగా, ఇక్కడ మాత్రం అది పాటించకపోవడం అన్యాయమని విమర్శించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని ఉద్యోగులకు చట్టబద్ధమైన పని వేళలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, సమయపాలన పాటించే విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తగిన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఈ సమస్యపై సిడిఎంఎ హైదరాబాద్, ఆర్‌డిఎంఎ వరంగల్ అధికారులకు కూడా పోస్టు, ఇమెయిల్ ద్వారా వినతిపత్రాలు పంపినట్లు వారు తెలిపారు.



## వేములవాడ భీమేశ్వర స్వామిని దర్శించిన హీరోయిన్ అనన్య నాగళ్ల

**(నారకట్ల మధు, ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల ) ఏప్రిల్ 18**

వేములవాడలోని ప్రసిద్ధ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సినీ హీరోయిన్ అనన్య నాగళ్ల దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డీఈవో భాస్కర శర్మ ఆమెకు లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఇక 'లీసా' సినిమా షూటింగ్‌ను కరీంనగర్‌లో పూర్తి చేసుకున్న సందర్భంగా, చిత్ర యూనిట్ సభ్యులు కూడా ఈ దర్శనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సతీష్ రెడ్డి, వీడియో గ్రాఫర్, డైరెక్టర్ జోహార్, ప్రొడ్యూసర్ చందు, అలాగే ప్రొడ్యూసర్ బీరప్ప నేని శివ పాల్గొన్నారు.



## మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన శివరాత్రి వెంకటేష్

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్) ఏప్రిల్,17**

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ సర్కిల్ లోని పోచారం డివిజన్ ఎనిమిదో వార్డులోని అన్నోజిగూడ లక్ష్మీనరసింహ కాలనీలో వేముల లక్ష్మమ్మ(వడ్డెర) మరణించడంతో విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి వెంకటేష్ వెంటనే స్పందించి దహన సంస్కారాల కోసం 5 వేల రూపాయలు ఘట్కేసర్ మండల వడ్డెర కుల సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు, అన్నోజిగూడ మాజీ వార్డు సభ్యులు బోదాసు వెంకటేష్ చేత మరణించిన వేముల లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు అందజేసి, ఆమె కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని, అవసరమైనప్పుడు వడ్డెర సంఘం ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కులస్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డిపేటలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 18 (ప్రజాతీర్పు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో శనివారం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా దాసరి గణేష్ మాట్లాడుతూ....నిన్నటి రోజున పార్లమెంట్లో ఏదైతే 131 వ రాజ్యాంగ సవరణ ప్రకారం మహిళలకు 33% రిజర్వేషన్లు చట్టసభలో కల్పించాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిల్లు ప్రవేశ పెడితే ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఇండియా కూటమి అలయన్సపార్టీలు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ డిఎంకె కాంగ్రెస్ పార్టీ వీరందరూ కలిసి ఓటింగ్ లో పాలుగోని మహిళల యొక్క 33% రిజర్వేషన్ బిల్లుకు వతిరేకంగావోటింగ్ చేసి బిల్లును నిర్వీర్యం చేశారు.భవిష్యత్తులో ఈ యొక్క పార్టీలకు యావత్ మహిళా లోకం బుద్ధి చెప్తారు. భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం ఈరోజు మండలం కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ తగలబెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో నంది నరేష్,ఊడుగుల యాదగిరి, కిరణ్ నాయక్,జితేందర్, అంతర్పుల తిరుపతి,బురక వేణు, పాల్గొన్నారు.

## ముదిరాజ్ లయన్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**రామడుగు, ఏప్రిల్18 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రామడుగు మండల కేంద్రం లోని హను మాన్ ఆలయం వద్ద ముదిరాజు లయన్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మొయిజ్ చేతుల మీదుగా శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మొయిజ్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అలాంటి సమయంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం గొప్ప సేవ అని కొనియాడారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని సూచించారు. గ్రామ ప్రజలు, ప్రయాణికులు ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని, ఎండాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తరచుగా నీరు తాగాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు నీలం అరుణ లక్ష్మణ్, మామిడి దిలీప్ కుమార్, మామిడి శ్రవణ్, అసోసియేషన్ అధ్యక్షుడు నీలం చందు, సభ్యులు మామిడి శేఖర్, నీలం వెంకటేష్, నీలం సతీష్, శ్రీకాంత్, రాగం సతీష్, నీలం చంద్రయ్య తదితరులు ఉన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### కోహెడ ఏఎంసీ చైర్ పర్సన్ నిర్మల జయరాజు

**కోహెడ ఏప్రిల్ 18 (ప్రజాతీర్పు)**

ఐకెపి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ధాన్యాన్ని అమ్ముకోవాలని కోహెడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నిర్మల జయరాజ్ అన్నారు. సిద్దిపేట జిల్లాకోహెడ మండలం నాగసముద్రాల గ్రామమంలో శనివారం ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ఆమె గ్రామ సర్పంచ్ పెరుక సరిత - రామచంద్రం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడుతోందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలను కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్, భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు చింతలపల్లి జనార్దన్ రెడ్డి, యాదగిరి, బస్వాపూర్ సర్పంచ్ లింగం నాయక్ మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్ నాగసముద్రాల ఉపసర్పంచ్ పర్వతం సారయ్య వార్డు సభ్యులు పద్మ కవిత శ్రీనివాస్ రెడ్డి స్వామి హమాలీ కార్మికులు రైతులు పాల్గొన్నారు.



## మహిళా బిల్లులో బలహీన వర్గాల మహిళలకు చోటేది?

### న్యాయవాది, రాజకీయ విశ్లేషకులు కిరణ్ కుమార్

**హుస్నాబాద్ ఏప్రిల్ 18 (ప్రజాతీర్పు)**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మహిళా బిల్లు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చట్టసభల్లో కల్పించాలని, బిల్లు తీసుకురావడం అభినందనీయమని కానీ మహిళా బిల్లులో బలహీన వర్గాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు సంబంధించి 33 శాతంలో వారి వాటా లేకపోవడం దారుణమని రాజకీయ విశ్లేషకులు, న్యాయవాది జే.కిరణ్ కుమార్ అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో ఈ బిల్లుపై స్పందిస్తూ... బలహీన వర్గాల ప్రస్తవన మహిళా బిల్లులో లేకపోవడం వల్ల వారు చట్టసభల ప్రాతినిథ్యానికి దూరమయ్యే అవకాశం ఉందన్నారు. మహిళా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన ఇండియా కూటమి సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 33 శాతం రిజర్వేషన్లలో బలహీనవర్గాలకు సంబంధించిన వారి రిజర్వేషన్ గురించి బిల్లులో పొందుపరచాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బలహీనవర్గాల రిజర్వేషన్ అంశం తేలిన తర్వాతే మహిళా బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందులో న్యాయవాదులు మణిగొండ యేసుదాసు, బత్తుల అరుణ్ తేజ్, పి.ప్రవీణ్ లు ఉన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారనే లక్ష్యంగా పోలీసుల వినూత్న కార్యక్రమం

### తప్పు చేసిన వాహనదారులకు జరిమానా బదులు గులాబీ దండలతో అవగాహన

**సిద్దిపేట్ హుస్నాబాద్ ఏప్రిల్ 18 (ప్రజాతీర్పు)**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ ట్రాఫిక్ పోలీసులు, హుస్నాబాద్ పోలీసులు శనివారం ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. సాధారణంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధించడం పరిపాటి, కానీ శనివారం "జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే" పేరుతో ఎటువంటి ఫైన్లు వేయకుండా, కేవలం ప్రేమతో కౌన్సెలింగ్ నిర్వహించి వాహనదారుల్లో మార్పు తెచ్చే ప్రయత్నం చేశారు.కార్యక్రమ ముఖ్యాంశాలలో భాగంగా హుస్నాబాద్ పట్టణంతో పాటు రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారులను తనిఖీ చేసిన పోలీసులు, నిబంధనలు పాటించని వారికి ఎటువంటి చలాన్లు విధించలేదు. బదులుగా, వారు చేసిన తప్పుకు ఎంత జరిమానా పడుతుందో వివరించి, ఆ నిబంధన ఉల్లంఘన వల్ల ప్రాణాలకు ఎంత ప్రమాదమో తెలియజేశారు. అనంతరం వారికి ఒక గులాబీ దండ వేసి, మళ్ళీ తప్పు చేయవద్దని సున్నితంగా హెచ్చరించారు. "కేవలం జరిమానాలు విధించడం మా ఉద్దేశం కాదు, ప్రతి వాహనదారుడు క్షేమంగా ఇంటికి చేరాలనేదే మా ఆకాంక్ష అని ట్రాఫిక్ పోలీసులు పేర్కొనడం కోసమెరుపు. ప్రజల ఆలోచనా విధానంలో మార్పు కోసమే ఈ 'జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే' నిర్వహించామని హుస్నాబాద్ ఎస్ ఐ లక్ష్మ రెడ్డి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ ఐ వెంకటేశ్వర్ రెడ్డి , ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'కృత్రిమ మేధతో ఆందోళన వద్దు

కృత్రిమేధ అన్ని రంగాల్లోకి శరవేగంగా విస్తరిస్తున్నది. ఈ నేపథ్యంలో న్యాయవ్యవస్థలో ఏఐ వినియోగంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ (సీజేఐ) కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయవ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించాలంటే అంతర్గత పరిమితులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. శనివారం బెంగళూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఏఐ గురించి భయపడొద్దని న్యాయాధికారులకు సూచించారు. 'టెక్నాలజీ సలహాలు ఇవ్వడంలో ఉపయోగపడుతుంది. మనుషులకు ప్రత్యామ్నాయం కాదు. న్యాయవ్యవస్థలో ఏఐ అనుసంధానం చేయాలంటే సమతుల్యతను పాటించాలి. ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే, మానవ మేధస్సు అనుభవాన్ని ఉపయోగించాలి' అని సీజేఐ అన్నారు.

# 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**మెదక్, ఏప్రిల్ 18 ( ప్రజా తీర్పు):**




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఓ సురేష్ , గృహ నిర్మాణ శాఖాధికారి మాణిక్యం, డిడబ్ల్యుఓ హేమ భార్గవి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## భద్రాద్రి జిల్లాటేకులపల్లిలో 41.2డిగ్రీలు మిట్టమధ్యాహ్నం మంటలు స్థాయి ఎండలు

**(పొనకంటి ఉపేందర్ రావు , ప్రజా తీర్పు టేకులల్లి) ఏప్రిల్ 18**



కొత్తగూడెం జిల్లాను భానుడు తన ప్రతాపంతో బెంబేలెత్తిస్తున్నాడు. శనివారం జిల్లాలోని మణుగూరులో 42ఢీజ, కొత్తగూడెంలో 42.3ఢీజ, భద్రాచలంలోఫ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాదిలో ఇదే అత్యధికం కావడం గమనార్హం.సింగరేణి గనుల ప్రాంతం కావడంతో ఇక్కడ ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుంది. మధ్యాహ్నం 12 గంటల నుంచే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. కూలీలు, కార్మికులు పనులకు వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారు. గోదావరి తీరంలోని భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయానికి మధ్యాహ్నం వేళల్లో భక్తుల రాక తగ్గింది.వైద్యుల **హెచ్చరిక:** జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ "జిల్లా వ్యాప్తంగా వడదెబ్బ, డీహైడ్రేషన్ కేసులు పెరుగుతున్నాయి. కొత్తగూడెం జిల్లా ఆసుపత్రికి రోజూ 20కి పైగా కేసులు వస్తున్నాయి. ప్రజలు తప్పనిసరిగా మధ్యాహ్నం పూట ఇంట్లోనే ఉండాలి. నీరు, మజ్జిగ, ా=ూ ద్రావణం ఫ్రూట్స్ ఎక్కువగా తీసుకోవాలి" అని సూచించారు.

**ప్రభావం:వ్యవసాయం:** నీటి ఎద్దడితో మిర్చి, పత్తి పంటలు దెబ్బతింటున్నాయి. ఇల్లందు, పాల్వంచ డివిజన్లలో రైతులు ఆందోళన చెందుతున్నారు.

**సింగరేణి:** ఓపెన్ కాస్ట్ గనుల్లో పని వేళలను యాజమాన్యం ఉదయం 6 నుంచి 11 గంటల వరకు కుదించింది.

**విద్య:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఒంటిపూట తరగతులు నిర్వహిస్తున్నారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఉపాధి హామీ పనులను ఉదయం 6 నుంచి 10:30 గంటల వరకు మాత్రమే చేస్తున్నారు. కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం మున్సిపాలిటీల ఆధ్వర్యంలో 40 చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లు, బస్టాండ్లు, మార్కెట్ ప్రాంతాల్లో మజ్జిగ పంపిణీ చేస్తున్నారు.వడదెబ్బ లక్షణాలుఇలా ఉంటాయి తలనొప్పి, కళ్లు తిరగడం, వాంతులు, చర్మం పొడిబారడం. ఇలాంటి లక్షణాలుంటే వెంటనే 108కి కాల్ చేయాలి లేదా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

## సీఈసీ తొలగింపునకు మళ్లీ విపక్షాల నోటీస్!



తమ మునుపటి నోటీసులు తిరస్కరణకు గురైనప్పటికీ వెరవకుండా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని కోరుతూ తాజా ప్రయత్నానికి విపక్షాలు సిద్ధమవుతున్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇందుకోసం పలు విపక్ష పార్టీల నాయకులు చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. అలాగే కాంగ్రెస్, టీఎంసీ, సమాజ్‌వాది పార్టీ, డీఎంకే సహా వివిధ పార్టీలకు చెందిన కనీసం ఐదుగురు సీనియర్ ఎంపీలు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తొలగింపు ప్రక్రియను ప్రారంభించేందుకు కొత్త నోటీస్ ముసాయిదాను రూపొందించే పనిలో ఉన్నారు.




## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు జన్మదిన వేడుకలు

- అమ్మ సేవా సదన్‌లో అన్నదాన కార్యక్రమం
- పాల్గొన్న జలగం యువసేన నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్. ఏప్రిల్ 18 (ప్రజా తీర్పు )**

సత్తుపల్లి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం అశ్వారావుపేటలో జలగం యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రమంలో జలగం యువసేన నాయకులు చిక్కం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ముందుగా వృద్ధాశ్రమ ఆవరణలో నాయకులు కేక్ కట్ చేసి జలగం వెంకట్రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది. ఆశ్రమవాసులకు స్వయంగా భోజనాలు వడ్డించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జలగం వెంకట్రావు నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పరితపించే నాయకుడని, ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని జలగం యువసేన సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ?కోటగిరి మోహన్ రావు, ?వేముల ప్రకాష్, ?కొటారు చలపతిరావు, ?ఆరేపల్లి వెంకటేశ్వరరావు, ?పల్లపు శ్రీరామ్మూర్తి, ఆరేపల్లి కిరణ్ కుమార్ గౌడ్, భూక్య శ్రీను, వేముల పండు, నారాయణ, ప్రసాదు, బండి రామకృష్ణ, నాయుడు శ్రీను మరియు జలగం యువసేన కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రద్దయిన నోట్లపై గైడ్‌లైన్స్ అవాస్తవం.. కేంద్రం ప్రకటన



కేంద్ర ప్రభుత్వం గతంలో రద్దు చేసిన కరెన్సీ నోట్లను మార్చుకోవడానికి రిజర్వ్ బ్యాంకు కొత్త మార్గదర్శకాలను జారీ చేసిందని వచ్చిన వార్తా కథనాన్ని కేంద్ర ప్రభుత్వం శనివారం ఖండించింది. ఆ వార్తలో నిజం లేదని, ఆర్‌బీఐ అలాంటి ప్రకటన ఏదీ చేయలేదని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోకి చెందిన ఫ్యాక్ట్ చెక్ యూనిట్ తెలిపింది. అటువంటి సమాచారాన్ని పంచుకునే ముందు విశ్వసనీయ వర్గాల నుండి ధ్రువీకరించుకోవాలని పీఐబీ పౌరులకు సూచించింది. తప్పు దారి పట్టించే లేదా వక్రీకరించిన కంటెంట్‌ను తమకు నివేదించాలని కూడా ప్రజలను కోరింది. రద్దు చేసిన రూ.500, 1000 నోట్లను మార్చుకునేందుకు ఆర్‌బీఐ కొత్త మార్గదర్శకాలను జారీ చేసినట్లు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది.

# భూగర్భ ఆస్తులకు నష్టం కలవకుండా పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

**మెదక్, ఏప్రిల్ 18 ( ప్రజా తీర్పు):**



శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో విద్యుత్, నీటిపారుదల, టెలికాం), టి ఫైబర్ ,గ్రామపంచాయతీ, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ అటవీ ,ఇంట్రా గ్రిడ్ అధికారులతో నుండి భూగర్భ ఆస్తులకు నష్టం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖలకు అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..జదీబణ ాజూజూ ఈ యాప్‌ను భారత ప్రభుత్వం (ఐశీ) రూపొందించింది. దీని ప్రధాన లక్ష్యం డిగ్గింగ్ (తవ్వకం) సమయంలో భూగర్భ లైన్లు దెబ్బతినకుండా కాపాడటం. తవ్వకం ముందు సమాచారం ఇవ్వడం ఎక్కడ తవ్వకం చేయబోతున్నారో ముందుగా ఖజూజూ లో నమోదు చేయవచ్చు. అని తెలిపారు. భూగర్భ సదుపాయాల వివరాలు తెలుసుకోవడం ద్వారా ఆ ప్రాంతంలో ఉన్న ఫైబర్ కేబుల్స్,గ్యాస్ పైపులు,నీటి లైన్లు ,వంటి వివరాలు తెలుసుకోవచ్చు అని అన్నారు. భూగర్భ ఆస్తులకు (పైప్‌లైన్‌లు, కేబుల్స్, పునాదులు) నష్టం కలగకుండా తవ్వకాలు జరపడం చాలా ముఖ్యమని దీనికోసం తవ్వకాలకు ముందే భూగర్భ యుటిలిటీ మ్యాపింగ్ (ఱా= వంటి సాంకేతికతతో) ఉపయోగించి, అధికారులు, సంబంధిత సంస్థల అనుమతులు తీసుకోవాలన్నారు. మానవీయ పద్ధతిలో జాగ్రత్తగా తవ్వడం, నిపుణుల పర్యవేక్షణ, మరియు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం తప్పనిసరి. గా వివరించారు.భూగర్భ ఆస్తుల రక్షణకు తీసుకోవాల్సిన ముఖ్యమైన చర్యలపై తవ్వకం చేపట్టే ప్రదేశంలో ఉన్న భూగర్భ కేబుల్స్, పైపులైన్ల సమాచారాన్ని (ఱా= ఉపయోగించి ముందుగానే గుర్తించాలన్నారు. అనుమతులపై సంబంధిత ప్రభుత్వ శాఖలు (విద్యుత్, నీటిపారుదల, టెలికాం) నుండి అనుమతులు మరియు మ్యాప్‌లను సేకరించుకోవాలని. సూచించారు. : యంత్రాలను (జీజదీ) వాడే ముందు, భూగర్భ వస్తువులున్నట్లు అనుమానం ఉన్న చోట చేతితో (మనుషులతో) జాగ్రత్తగా తవ్వాలని సూచించారు. : నిపుణులైన ఇంజనీర్ల పర్యవేక్షణలో మాత్రమే ఇటువంటి పనులు జరగాలని చెప్పారు. అప్రమత్తతలో భాగంగా: తవ్వకం ప్రదేశంలో హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. తవ్వకాలు జరిపేటప్పుడు చట్టపరమైన నిబంధనలను పాటించడం, ప్రజల భద్రతను (ప్రభుత్వ ఆస్తులతో సహా) కాపాడడం మన కర్తవ్యం అని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి పి వో యాదయ్య, జిల్లా అటవీ అధికారి జోజీ ,.ఈ.డి.యం సందీప్ టి ఫైబర్ మేనేజర్ ఈశ్వర్, టి ఫైబర్ డి ఈ అవినాష్, టి ఫైబర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రామ్, మిషన్ భగీరథ అధికారి సంపత్, గ్రిడ్ అధికారి నాగభూషణం, ఈ ఈ పి ఆర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ కుట్రలను తిప్పికొడదాం!

- ఇందిరా పార్క్ వద్ద యూత్ కాంగ్రెస్ మహా ధర్నా
- హాజరైన అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, ఏప్రిల్ 18,(ప్రజా తీర్పు )**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ గర్జించింది. దేశ ప్రజల ఆవేదనను తెలియజేస్తూ శనివారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద భారీ మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివాదాస్పద ఇండో-యూఎస్ ట్రేడ్ డీల్ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఒప్పందం వల్ల భారత వ్యవసాయ మార్కెట్ కుప్పకూలుతుందని, విదేశీ సంస్థల ధాటికి స్థానిక పాడి పరిశ్రమ అస్తిత్వం కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలు తీవ్ర ఒత్తిడికి లోనై మూతపడే పరిస్థితి వస్తుందని మండిపడ్డారు. ప్రధాని మోదీ, ట్రంప్‌తో కుమ్మక్కై సుమారు 50 లక్షల కోట్ల రూపాయల ఒప్పందంతో దేశ ప్రయోజనాలను పణంగా పెడుతున్నారన్నారు. 140 కోట్ల భారతీయుల వ్యక్తిగత సమాచారాన్ని విదేశీ సంస్థలకు అమ్మేయడం దారుణం. ఈ ఒప్పందాలన్నీ అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు మేలు చేయడానికే తప్ప, సామాన్య రైతులకు ఏమాత్రం ఉపయోగపడవు అని నాయకులు ధ్వజమెత్తారు. ?రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో వైఫల్యం చెందిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని యూత్ కాంగ్రెస్ శ్రేణులు నినదించారు. రైతుల పక్షపాతి అయిన కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ మహా ధర్నాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, అశ్వారావుపేట నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్, దమ్మపేట అధ్యక్షులు కాక రమేష్, చంద్రుగొండ అధ్యక్షులు చిన్నంశెట్టి మహేష్, ములకలపల్లి అధ్యక్షులు కొడిమే వంశీ పాల్గొన్నారు. వీరితో పాటు వీర్రాజు, వెంకటేష్, జితేంద్ర, నాగ ప్రశాంత్, శివ, వెంకీ నాయుడు తదితరులు పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు.

## ఇంటికి చేరాలి..." అనే షార్ట్ ఫిల్మ్‌ను శనివారం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ప్రారంభించారు



**మెదక్, ఏప్రిల్ 18 ( ప్రజాతీర్పు):**

రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు యువతలో రహదారి భద్రతపై సరైన అవగాహన కల్పించడం లక్ష్యంగా, మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "99 రోజుల కార్యక్రమం -- సురక్షిత ప్రయాణం (Arrive Alive)" కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, Project ABC 3.0 కింద రూపొందించిన "ఇంటికి చేరాలి..." అనే షార్ట్ ఫిల్మ్‌ను శనివారం జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ షార్ట్ ఫిల్మ్ ద్వారా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ప్రజలకు ముఖ్యంగా యువతకు ఒక స్పష్టమైన సందేశాన్ని అందించారు హెల్మెట్ ధరించడం ఒక ఎంపిక కాదు... అది ప్రాణ రక్షణకు అవసరం. ప్రస్తుతం చాలా మంది యువత ట్రాఫిక్ నియమాలను నిర్లక్ష్యం చేస్తూ, పోలీస్ విధించే జరిమానాలను ప్రతికూలంగా భావిస్తున్నారు. అయితే, ఈ చిత్రం ద్వారా పోలీసులు విధించే జరిమానాలు శిక్ష కోసం కాకుండా, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తీసుకునే రక్షణ చర్యలేనని స్పష్టంగా తెలియజేయబడింది ఈ వీడియో ముఖ్యంగా యువత ఆలోచన విధానంలో మార్పు తీసుకురావడం లక్ష్యంగా రూపొందించబడిందిఒక చిన్న నిర్లక్ష్యం జీవితాంతం బాధకు దారి తీస్తుందని, హెల్మెట్ ధరించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడుకోవచ్చుని ఈ చిత్రం బలంగా తెలియజేస్తుంది. ఈ షార్ట్ ఫిల్మ్‌లో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ (WDCW) సిబ్బంది మరియు ఉమ్మడి జిల్లా చీ 6 స్టాఫ్ రిపోర్టర్ మధు స్వయంగా నటించి, సామాజిక బాధ్యతను ప్రతిబింబించారు. కాన్సెప్ట్, స్క్రిప్ట్, ఎడిటింగ్ కూరపాటి సునీత రాకేష్ చేయడం జరిగింది. జిల్లా ప్రజలందరూ, ముఖ్యంగా యువత, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి హెల్మెట్ ధరించడం ద్వారా సురక్షితంగా ఇంటికి చేరాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది "జరిమానా కాదు... మీ ప్రాణ రక్షణ. హెల్మెట్ ధరించండి... సురక్షితంగా ఇంటికి చేరండి.

## ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి సంఘీభావం

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల) ఏప్రిల్ 18**



రామకృష్ణాపూర్ సిహెచ్ పి లో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో టెండర్ రద్దు అయిన 230 మంది కాంట్రాక్టు కార్మికులు గత కొన్ని రోజులుగా చేస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని సి.హెచ్.పి కి రావడం జరిగింది. వారికి పోరాటానికి మద్దతుగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు తరపున సంఘీభావం తెలియజేస్తూ బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి మాట్లాడుతూ గత పది రోజులుగా కాంట్రాక్టు కార్మికులు వివిధ పద్ధతుల్లో ఆందోళన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని వారి ఆందోళన కార్యక్రమాలను గమనించిన కార్మిక శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే వివేక్ వారు స్పందిస్తూ కొత్త టెండర్ లోను ఎలాంటి షరతులు, కొత్త నిబంధనలు లేకుండా పాతవారిని తీసుకోవాలని స్తానిక జిఎం వారికి సూచించడం జరిగిందని, దాని ప్రకారం స్థానిక జీఎం వారు స్పందించి ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి భరోసా కల్పిస్తూ ఆందోళనలకు తెరదించాల్సిన అవసరం ఉన్నదన్నారు. కొత్త టెండర్ లో పోస్టుల సంఖ్యను 90కి తగ్గించకుండా పాత విధంగా 126 పోస్టులకు తీసుకోవాలని లేదంటే పోరాటం మరింత ఉధృతం చేయడానికి సంఘీభావం తెలుపుతున్న అన్ని యూనియన్లను కలుపుకొని పోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం.శీను తో పాటు సి.హెచ్.పిట్ సెక్రటరీ గుజ్జ.సతీష్, పంగ.మల్లేష్ సీనియర్ నాయకులు అలవాల.సంజీవ్ మరియు సిహెచ్పి కార్మికులు ఉన్నారు.

## మహిళా బిల్లు అడ్డుకోవడం దురదృష్టకరం

- ఎమ్మెల్సీ మల్క కొమరయ్య
- కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని హెచ్చరిక

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 18,( ప్రజా తీర్పు):**



మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు నిలిచిపోవడం అత్యంత బాధాకరమని, ఇది మహిళల అభ్యున్నతికి పెద్ద దెబ్బగా నిలిచిందని టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య విమర్శించారు. పార్లమెంట్‌లో ప్రతిష్టాత్మకమైన మహిళా బిల్లులను అడ్డుకున్న కాంగ్రెస్ తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లో విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును అడ్డుకోవడం ముమ్మాటికీ మహిళల పట్ల చేసిన ద్రోహమని అన్నారు. 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో మహిళా సంక్షేమంపై సరైన దృష్టి పెట్టలేదని విమర్శించారు. మహిళల హక్కులను అడ్డుకునే కుటిల రాజకీయాలకు కాంగ్రెస్ పాల్పడుతోందని, కేవలం రాజకీయ లాభాల కోసమే ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని అడ్డుకుందని ఆరోపించారు. ఈ చర్యలతో కాంగ్రెస్ అసలు స్వరూపం దేశ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు స్పష్టమైందని పేర్కొన్నారు. ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కొమరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా బిల్లుకు మద్దతుగా బీజేపీ, యువ మోర్చా నాయకులు చేపట్టిన శాంతియుత నిరసనలపై పోలీసులు అరెస్టులు చేయడం తగదని, ఈ చర్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని, మహిళలే సరైన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. మహిళా సాధికారతకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారికి భవిష్యత్తులో రాజకీయంగా తగిన ఫలితం ఎదురవుతుందని పేర్కొన్నారు.



## జనగణనలో స్వీయ నమోదు విధానం సులభతరం తాసిల్దార్ కిషోర్

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, ఏప్రిల్ 18,(ప్రజా తీర్పు )**

అశ్వారావుపేట - ఏప్రిల్ 16 : 2027 జనగణన స్వీయ నమోదు కార్యక్రమం ద్వారా ఓటర్ నమోదు విధానం సులభతరమని తాసిల్దార్ దాసరి కిషోర్ సూచించారు. శనివారం అశ్వారావుపేట రైతు వేదికలో జన గణన పై అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం నేటి నుండి 30వ తేదీ వరకు 15 రోజులపాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ జాతీయ జనగణన స్వీయ నమోదు పై అధికారులు పారదర్శకంగా పని చేయాలని సూచనలు చేశారు. 15 రోజులు పాటు విభిన్న వర్గాలను లక్ష్యంగా చేసుకొని ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాలు, కార్మికులు, వృద్ధులు అన్ని వర్గాల పై దృష్టి సారిస్తూ అవగాహన ప్రచారం జోరు పెంచాలన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్ 20 27 జనగణన స్వీయ నమోదు తో పాటు సర్వే నిర్వహణపై అధికారులకు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

## విద్యను మించిన దైవం లేదు... భవిష్యత్తులో గొప్పగా చదువుకోని రాణించాలి

- ఇంటర్మీడియట్ స్టేట్ టాపర్ ను సన్మానించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, ఏప్రిల్18 (ప్రజాతీర్పు)**



విద్యను మించిన దైవం లేదని, భవిష్యత్తులో గొప్పగా చదువుకొని రాణించాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాలలో స్టేట్ ర్యాంక్ సాధించిన మంథని పట్టణం తెలంగాణ మైనార్టీ సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థిని మనోజ్ఞ బైపిసి ప్రథమ సంవత్సరంలో 440కి 436 మార్కులు సాధించింది. మైనార్టీ కళాశాల విద్యార్థిని మనోజ్ఞను తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. శాలువాతో సన్మానించి, ఆశీర్వదించారు. మనోజ్ఞ ఉన్నత మార్కులు సాధించడం గొప్ప విషయమన్నారు. గతంలో విద్య కొందరికే అనేది ఉండేదని, ఇప్పుడు మాత్రం అందరికి అందుబాటులో ఉందని, ప్రతి ఒక్కరు మంచిగా చదువుకొని రాణించాలన్నారు. గురుకులాలు రాష్ట్రంలో ఉన్నతంగా కొనసాగుతున్నాయని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అత్యుత్తమ మార్కులు కనబరిచిన మనోజ్ఞను మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ శ్యామల, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, ఖానాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దోరగొర్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు జంజర్ల శ్రావణ్, నాయకులు జంజర్ల నరేష్, సందేవన మధుకర్, రణధీర్, సందేవేన పోషన్న, తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లు లేనివారికి న్యాయం చేస్తాం

### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్

**గోదావరిఖని ఏప్రిల్ 18,( ప్రజాతీర్పు):**

మంద కొమరమ్మ కాలనీ వాసుల దీక్షలు ఎనిమిదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా కాలనీవాసులు భారీగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకొని తమ సమస్యలను వివరించారు. ఇల్లు లేని వారికి నివాస సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. వారి వినతిని ఆలకించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సానుకూలంగా స్పందిస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "మీకు ఇల్లు కల్పించడం నా బాధ్యత" అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి కాలనీవాసుల సమస్యలను ఎమ్మెల్యేకు వివరంగా తెలియజేశారు. 11వ డివిజన్ కార్పొరేటర్ దాసరి విజయ్ కూడా కార్యక్రమంలో పాల్గొని కాలనీ ప్రజలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంద్ర అరుణ, రెంటాల రాధా, మచ్చ సుజాత, రామంచ సరోజన, ఆవునూరి గౌరీ, అంబాల అర్చన, కనకం సుగుణ, మంద రవికుమార్, రాసపల్లి రవికుమార్, మైస రవీందర్, అంబాల రాజ్ కుమార్, మాతంగి కుమార్, కల్వల ప్రదీప్, పుల్లూరు కొమరయ్య, కొంద్ర శ్యామ్, ఈర్ల రవి తదితరులతో పాటు ఎంఆర్పీఎస్ నాయకులు కన్నూరి ధర్మేందర్ మాదిగ, పల్లె బాపు మాదిగ, కాశిపేట సదానందం మాదిగ, మడిపల్లి దశరథం మాదిగ, కాశిపేట రాజయ్య మాదిగ, రాచర్ల రాజేశం మాదిగలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గుల్లకోట పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని అభినందించిన మంత్రి, జిల్లా కలెక్టర్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజా తీర్పు, ఎండపల్లి) ఏప్రిల్ 18**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న చందూరి రాజిరెడ్డి అంకితభావంతో విధులు నిర్వహిస్తూ, దాతల సహకారంతో పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి,విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యా బోధన అందించి , రాష్ట్ర ఉత్తమ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ చే ప్రశంసలు పొంది, సన్మానింపబడ్డారు. కార్పొరేట్ పాఠశాలకు విద్యార్థులను తీర్చిదిద్దడం, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులను పాఠశాలలో నమోదు చేయడం, ఆదర్శవంతమైన పనితీరుతో రాష్ట్రంలోనే ఉత్తమ ప్రాథమిక పాఠశాల గుల్లకోటను తీర్చిద్దారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం జరిగిన ధర్మపురి నియోజకవర్గ స్థాయి ప్రధానోపాధ్యాయుల సమావేశంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లు చందూరి రాజిరెడ్డిని ప్రశంసించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కే.రాము, ఎండపల్లి మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ల సమ్మె విరమణ

- భట్టి విక్రమార్కతో చర్చలు సఫలం
- డిమాండ్ల పరిష్కారానికి హామీ

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 18,( ప్రజా తీర్పు):**



రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న విద్యుత్ ఆర్టిజన్ల సమ్మెకు ముగింపు పలికారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో శుక్రవారం జరిగిన చర్చలు సానుకూలంగా ముగియడంతో టీవీ ఏఈ జేఏసీ సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించింది. గత పది రోజులుగా ఆర్టిజన్ కార్మికులు తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేపట్టగా, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 97 శాతం మంది పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్చలకు ముందుకు వచ్చి, సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఆర్టిజన్లను కన్వర్షన్ చేయడం, ఏపీఎస్‌సీబీ నిబంధనలు అమలు చేయడం వంటి ప్రధాన డిమాండ్లపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం లేకుండా పరిష్కరించగల అంశాలను వెంటనే అమలు చేయాలని ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్‌కు భట్టి విక్రమార్క సూచించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టిజన్ నాయకుడు దుర్గం విశ్వనాథ్ మాట్లాడుతూ, తమ సమస్యలపై చర్చించి పరిష్కారానికి ముందుకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, విద్యుత్ శాఖ అధికారులకు, జేఏసీ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారులను అరెస్టు చేయడం అన్యాయం

**హుస్నాబాద్ ఏప్రిల్ 18 (ప్రజాతీర్పు)**



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రజా పోరాటాలు నిర్వహించి పోలిస్ కేసుల పాలై జైలుకెళ్లి కోర్టుల చుట్టు తిరిగిన ఉద్యమకారులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్యాయం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం రూ. 25 వేల ఫించన్ మంజూరి చేసి మిగతా సంక్షేమ పథకాలు ఇచ్చి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఎన్నికల హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తోందని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నాడు సచివాలయం ముట్టడించిన ఉద్యమ కారులను అన్యాయంగా పోలీసులు అరెస్టు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేస్తే ఉద్యమాలు ఎందుకు చేస్తారని ప్రశ్నించారు? కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ... ఎన్నికల సందర్భంగా 6గ్యారంటీలలో భాగంగా తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను రెవంత్ రెడ్డి అమలు చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020